


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 81 | ఆదివారం 22 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## గేట్ ఫలితాల్లో ఆర్జీయూకేటీ విద్యార్థుల సత్తా




## ఆధ్యాత్మిక కేంద్రాలుగా టిటిడి ఆలయాలు



తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లకుండా కఠిన చర్యలు
కాలుష్య రహితంగా తిరుమల క్షేత్రం అభివృద్ధి
అధికారులకు సిఎం చంద్రబాబు సూచనలు

## పశు పోషకులకు ఊరట



రుసుములపై సడలింపులు జారీ
మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి

## ఫుడ్ సేఫ్టీలో అత్యాధునిక పరిశోధన శాల



అక్రిడిటేషన్ వచ్చాక పూర్తిస్థాయి పరీక్షలు
వెల్లడించిన ఏపీ మంత్రి సత్యకుమార్

## వ్యవసాయ అసిస్టెంట్ల బదిలీలు.



కృష్ణా, కర్నూలు జిల్లాల్లోని గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ల (వీఏఏ) బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి ముప్పు?



స్పీకర్ తీర్పుపై హైకోర్టులో బీజేపీ సవాల్



# కూటమిదీ అప్పుల బాటే!

- గత రెండు బడ్జెట్లలో రూ.లక్ష కోట్ల రుణాలు
- బడ్జెట్ అంచనాకు మించి ఖర్చు చేసిన ఫలితం
- అప్పులను రెవెన్యూ ఖర్చులకు వాడిన వైసీపీ
- వారసత్వంగా కూటమికి వేలకోట్ల అప్పులు, వడ్డీలు
- అయినా, ఖర్చుల్లో ఏ మాత్రం తగ్గని దూకుడు
- మరో 1.25 లక్షల కోట్ల రుణాలకు గ్యారంటీలు
- ఆదాయంలో మాత్రం ఎదుగూబొదుగూ లేదు
- ఖర్చులపై నియంత్ర ణలేదు
- 11 నెలలకే 183 శాతానికి రెవెన్యూ లోటు

జగన్ హయాంలో అప్పులను తిరిగి ఖజానాకు పైసా ఆదాయం కూడా తెచ్చిపెట్టలేని రెవెన్యూ ఖర్చుల కోసమే ఎక్కువగా వినియోగించారు. నాడు వైసీపీ నిర్వాకం వల్ల ఈనాడు కూటమి ప్రభుత్వం వేలకోట్ల రూపాయల అప్పులు, వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి. అప్పులు అంచనాలు దాటిపోతే జరిగేదిదే. అయినా, కూటమి సర్కారు కూడా రెవెన్యూ ఖర్చులను పెంచుకుంటూ పోతోంది. గత రెండు బడ్జెట్లలో అప్పుల పద్దును రూ. లక్ష కోట్లు చొప్పున దాటించేసింది.బడ్జెట్లో కూటమి ప్రభుత్వం వేసే అప్పుల అంచనా ఒకటి. వాస్తవంలో కనిపించే దృశ్యం మాత్రం దీనికి పూర్తి భిన్నం. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు రెండు బడ్జెట్లు అమలు చేసింది. ఏ బడ్జెట్ అంచనాల్లోనూ అప్పులు రూ.లక్ష కోట్లు చూపించలేదు. కానీ, వాస్తవానికి ఈ రెండేళ్లు కూడా బడ్జెట్ అప్పులే రూ.లక్ష కోట్లు దాటాయి. 2024-25లో రూ లక్షా ఐదువేల కోట్లు, 2025-26లో మార్చి 18వ తేదీ నాటికి రూ.లక్షా నాలుగు వేల కోట్లు అప్పులు చేశారు. మార్చి ముగిసేలోపు ఇవి మరింత పెరగొచ్చు. రెండేళ్లలో ప్రభుత్వం చేసిన బడ్జెట్ అప్పులే రూ.2 లక్షల 9 వేల కోట్లు ఉన్నాయి. ఇవి కాకుండా ఈ రెండేళ్లలో రూ.1.25 లక్షల కోట్లకు గ్యారంటీలు ఇచ్చింది. వీటిలో సగానికి పైగా తెచ్చి వాడారు.

2లో



2లో

# ఇరాన్‌పై దాడులు మరింత తీవ్రం చేస్తాం

ఇరాన్‌పై వచ్చేవారం దాడులు మరింత తీవ్రతరం చేస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ హెచ్చరించారు. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త వైమానిక దాడులు ఉధృతం చేస్తామని కాట్జ్ తెలిపినట్లుగా ఇజ్రాయెల్ పత్రిక ఒకటి తెలిపింది. ఇరాన్ పాలకులు, ఆ దేశానికి ఆదాయవనరుగా ఉన్న మౌలిక సదుపాయాలపై తమ రెండు దేశాలు జరిపే దాడులు మరింత పెరుగుతాయని అన్నారు. ఈ యుద్ధం లక్ష్యాలను సాధించేవరకు ఆపేది లేదని కాట్జ్ స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ భద్రతకు, అమెరికా ప్రయోజనాలకు పొంచి ఉన్న ముప్పు తొలగిపోయే వరకు ఆ దేశ పాలనా యంత్రాంగం, కమాండర్లు, వ్యూహాత్మక సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుంటామని స్పష్టం చేశారు.ఇరాన్‌పై క్రమంగా సైనిక చర్యను తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన గంటల వ్యవధిలో ఇజ్రాయెల్ మంత్రి నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం.

ఇరాన్ నుంచి అణుముప్పును తొలగించడం, దాని సైనిక సామర్థ్యాలను దెబ్బతీయడం, ఆ దేశ ప్రజలకు స్వేచ్ఛను కల్పించడమే తమ ముందున్న లక్ష్యాలని అంతకుముందు ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహూ అన్నారు.

# డీపీతో దోచేశారు

- మాజీ డీజీపీ మనుమరాలి వాట్సాప్ డీపీ
- ఫొటోతో ఆమె అకౌంటెంట్‌కు సందేశం
- 1.20 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు
- విదేశీ ఉద్యోగం పేరిట ఓ యువకుడికి
- రూ.10.15 లక్షలకు కుచ్చుటోపీ
- ఓటీపీ, ఫోన్ ధ్రువీకరణ లేకుండా ఓ
- వ్యక్తి ఖాతా నుంచి రూ.40 లక్షల బదిలీ
- సైబరాబాద్ పరిధిలో 3 రోజుల్లో 7 కేసులు
- రూ.1.55 కోట్లు కాజేసిన కేటుగాళ్లు

2లో



హైదరాబాద్ సిటీ, హైదరాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ఏదో ఒక రూపంలో అమాయకులను కొల్లగొడుతూనే ఉన్నారు. ఈ క్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త అయిన ఓ మాజీ డీజీపీ మనుమరాలికి టోకరా వేసిన సైబర్ నేరగాళ్లు ఆమె అకౌంటెంట్‌ను బురిడీ కొట్టించి రూ.1.20 కోట్లు కాజేశారు. మరోపక్క, డబ్బు మీద అత్యాశతో కొందరు సైబర్ నేరగాళ్ల వలలో పడి తమ కష్టార్జితాన్ని పోగొట్టుకున్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సైబర్

## కేంద్రమంత్రి అమిత్ షాకు రాజాసింగ్ లేఖ

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందంటూ ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ విషయానికి సంబంధించి తాను



2లో

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి మరో షాక్

పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్ పార్టీ ఉదంతం తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది.

2లో



## ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం
రాబోయే ద్రవ్యోల్బణ సునామికి సంకేతాలు: రాహుల్



# అడవుల రక్షణ సామూహిక బాధ్యత



'అడవులు భూమాతకు ఊపిరితిత్తులు. నదులకు, జీవవైవిధ్యానికి మూలం. వాటిని రక్షించడం అంటే మన ఉనికిని రక్షించుకోవడం' అని ఉపముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన ఎక్స్ వేదికగా సందేశం ఇచ్చారు. 'అడవులను రక్షించడం అనేది ఒక ఐచ్ఛికం కాదు.. సామూహిక బాధ్యత. ప్రభుత్వం పచ్చదనాన్ని 50 శాతానికి పెంచాలనే దృఢ సంకల్పంతో ఉంది. ఇందులో భాగంగా మరింత పచ్చని, ఆరోగ్యకరమైన, సుస్థిరమైన భవిష్యత్ దిశగా 'వన మహోత్సవం', 'మహా హరిత గోడ' కార్యక్రమాల అమలు వంటి చర్యలు తీసుకుంటోందని' పేర్కొన్నారు.

# ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పతనం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. 'డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాంకాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకేతాలు' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం చెప్పవచ్చు కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు. సామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరుగుతాయని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై (ఎంఎస్ఎంఈ) తీవ్ర ప్రభావం పడి అవి కుదేలవు తాయని, ప్రతి వస్తువు ధర పెరిగిపోతుందని, విదేశీ పెట్టుబడులు దేశం నుంచి వేగంగా తరిలిపోతాయని, ఇందువల్ల స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతాయని చెప్పారు. త్వరలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరగనున్నాయని, అవి పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతుందని రాహుల్ జోస్యం చెప్పారు. కేంద్రంపై నేరుగా విరుచుపడుతూ... ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే స్పష్టమైన ప్రణాళిక ఏదీ కేంద్రం వద్ద లేదని అన్నారు. 'మోదీ ప్రభుత్వానికి దిశానిర్దేశర కానీ వ్యూహం కానీ లేవు. వారి వద్ద ఒట్టి మాటలే ఉన్నాయి. ప్రభుత్వం ఏమి చెబుతుందనేది కాదు..సామాన్యుడి పళ్ళెంలో ఏమి మిగిలిందనేదే అసలు ప్రశ్న' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# పశ్చిమాసియా సంక్షోభంలో మహాపరాధులు

తొలుత, యుద్ధం తొలిరోజునే మరణించిన ఇరాన్ అధినేత అయతొల్లా ఖమేనీ విషయాన్ని చూద్దాం. బాంబుల వర్షం కురుస్తున్నా సురక్షిత ప్రదేశానికి వెళ్లడానికి ఖమేనీ నిరాకరించాడు. ఉద్దేశపూర్వకంగా మరణాన్ని ఆహ్వానించాడు. తన అంతిమ రోజుల్లో ఖమేనీ ప్రదర్శించిన ధైర్యం ఆయన నైతిక ఉన్నతికి తార్కాణం. ఈ కారణంగా ఖమేనీని సామ్రాజ్యవాద వ్యతిరేక యోధుడుగా వామపక్ష మేధావులు కొంతమంది కీర్తిస్తున్నారు. ఖమేనీ వీరోచితంగా మరణించాడు, సందేహం లేదు. అయితే ఇది, ఆయన సజీవుడుగా ఉన్నప్పుడు తన అపార అధికారాలను ఏ విధంగా ఉపయోగించారు అన్న వాస్తవాన్ని అస్పష్టపరచకూడదు. ఇరాన్ సర్వాధినేతగా ఖమేనీ ముందు మూడు మార్గాలు ఉన్నాయి. అవి, తన ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలకు ప్రతిస్పందించి, రాజకీయ ప్రక్రియల నుంచి మతాచార్యులను ఉపసంహరించి, స్వేచ్ఛాయుత సమాజాన్ని అభివృద్ధిపరచడం. మహిళలపై విధించిన అన్ని ఆంక్షలను తొలగించి దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ జీవితంలో వారిని పూర్తిగా భాగస్వాములను చేసి ఉండవలిసింది. ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా తదితర గల్ఫ్ దేశాలకు ఉన్నట్టుగానే ఇరాన్‌కు అపార చమురు నిక్షేపాలు ఉన్నాయి. ఆ దేశాలలో లేని విధంగా ఇరాన్‌లో విద్యాధికులు అధికంగా ఉన్నారు. 1979 ఇస్లామిక్ విప్లవానికి ముందు కాలంలో ఇరానియన్ మహిళలు విద్యారంగంలోనూ, వివిధ వృత్తులలోను కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఉండేవారు. గల్ఫ్ దేశాలకు లేని సమున్నత సాంస్కృతిక చరిత్ర ఇరాన్‌కు ఉన్నది. పురాతన నాగరికతకు నెలవైన ఇరాన్ నుంచి చాలామంది సుప్రసిద్ధ తాత్వికులు, మహాకవులు, సంగీతవేత్తలు ప్రభవించారు. సంపద్వంతమైన స్వావలంబన ఇరాన్‌ను నిర్మించేందుకు ఆ సముదాత్త చరిత్రను ఖమేనీ ఉపయోగించుకుని ఉండవల్సింది. అధికారంలో ఉన్న సుదీర్ఘకాలంలో ఆర్థికాభివృద్ధితో పాటు ప్రజాస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఖమేనీ కృషిచేసి ఉండవల్సింది. లేదూ, సింగపూర్ తరహాలో ప్రజాస్వామ్య పురోగతిని ఉపేక్షించి ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యమిచ్చి ఉండవలిసింది. అయితే ఈ రెండు మార్గాలకు భిన్నంగా ఖమేనీ పాలన మూడో మార్గాన్ని అనుసరించింది. స్వదేశంలో ప్రజలపై తీవ్ర అణచివేత విధానాలను అమలుపరిచింది. వైదేశిక నీతిలో విస్తరణవాదానికి ప్రాధాన్యమిచ్చింది. లెబనాన్, యెమెన్‌లో తనకు అనుకూలంగా ఉండే సాయుధ బృందాలను ప్రోత్సహించింది. సిరియాలో అస్సాద్ క్రూరపాలనకు మద్దతునిచ్చింది. తద్వారా ఆ దేశాలు అతలాకుతలమవడంలో కీలక పాత్ర వహించింది. మరీ ముఖ్యంగా ఖమేనీ నేతృత్వంలో ఇరాన్ దురహంకారపూరితంగా ఇస్లామిక్ ప్రపంచానికి తననుతాను నాయకుడుగా నిర్దేశించుకున్నది. యూదు రాజ్యమైన ఇజ్రాయెల్ పట్ల వ్యతిరేకతను ప్రదర్శించింది. ఇజ్రాయెల్‌ను సుదీర్ఘకాలంగా పరిపాలిస్తున్న బెంజమిన్ నెతన్యాహు సైతం ఖమేనీ వలే మత తీవ్రవాది. ఎటువంటి దయాదాక్షిణ్యాలు లేకుండా వ్యవహరించే వ్యక్తి. కుటుంబ నేపథ్యమే నెతన్యాహును యూదు మత తీవ్రవాదిగా మార్చింది. తండ్రి కరడుగట్టిన మితవాద యూదు చరిత్రకారుడు. సైనికాధికారిగా ఉన్న సోదరుడు 1976లో ఉగ్రవాదుల చెర నుంచి ఇజ్రాయెలీలను విడిపించడంలో ప్రాణాలు కోల్పోయిన వీరుడు. ప్రధానమంత్రిగా నెతన్యాహు, పాలస్తీనియన్లకు స్వతంత్ర దేశం ఏర్పాటును ఎటువంటి మినహాయింపులు లేకుండా వ్యతిరేకిస్తూ వస్తున్నారు. పాలస్తీనియన్ అథారిటీ పట్ల అతడి అణువణువులో అపార ద్వేషమున్నది. ఆ సంస్థ ప్రాబల్యాన్ని తగ్గించేందుకు ఒక దశలో హమాస్‌కు సైతం అతడు మద్దతునిచ్చాడు. అక్టోబర్ 2023లో ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి నెతన్యాహు చాలా పైశాచికంగా ప్రతిస్పందించాడు. ఇజ్రాయెల్ సైన్యం గాజాలో 75 వేల మందికి పైగా పౌరులను హతమార్చింది. లక్షలాది ఇజ్రాయెలీలను నిరాశ్రయులను చేసింది. ఈ చర్యలకుగాను అంతర్జాతీయ నేర విచారణ న్యాయస్థానం నెతన్యాహుపై యుద్ధ నేరస్థుడుగా అభియోగం మోపింది. నిజానికి అతడిని ఆ విధంగానే పరిగణించితీరాలి. నెతన్యాహు, ఆయన కుటుంబ సభ్యులపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అధికారంలో కొనసాగాలంటే వాటి అడ్డు తొలగించుకోవాలి. అందుకే ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రేరేపించి, కొనసాగిస్తున్నాడని నెతన్యాహును పలువురు నిందిస్తున్నారు. పశ్చిమాసియా యుద్ధంలో మూడో ప్రధాన వ్యక్తి డోనాల్డ్ ట్రంప్ విషయమేమిటి? అధికార లాలసే ఈయననూ నడిపిస్తున్నది. క్రైస్తవ ధర్మాన్ని పరిపూర్ణంగా అనుసరించే వ్యక్తినని ట్రంప్ చెప్పుకుంటాడు. అయితే ఆ ధర్మం నిర్దేశించిన దివ్య ప్రవర్తనా నియమావళిని ఈ మహాశయుడు పాటించడు. ఈ శతాబ్ది మొదటి దశకంలో డెమొక్రాటిక్ పార్టీ సభ్యుడుగా ఉన్న ట్రంప్ ఆ తరువాత 2016లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అమెరికా అధ్యక్షపదవికి ఎన్నికయ్యాడు. 2024లో యుద్ధ వ్యతిరేకత నినాదంతో రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్ నైజీరియా, సోమాలియాలపై బాంబు దాడులకు ఆదేశించాడు. వెనెజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి అమెరికా జైలులో నిర్బంధించాడు. ఆ తరువాత ఇరాన్‌పై పెద్ద ఎత్తున సైనిక దాడులు ప్రారంభించాడు. వీటిలో ఏ ఒక్క దేశం నుంచి కూడా అమెరికాకు వాటిల్లే ముప్పు ఏమీ లేదు. శాంతి ప్రియుడినని చెప్పుకున్న ట్రంప్ యుద్ధోన్మాదిగా వ్యవహరిస్తున్నాడు. ట్రంప్ సైద్ధాంతిక వ్యక్తి కాదు. అతడి నిర్ణయాలకు, చర్యలకు మార్గనిర్దేశం చేసేది స్వప్రయోజనాలే. అధికారలాలసతో పాటు అతడిని ఉత్సాహపరిచేవి దురాశ, అహంకారాలే. ఇరాన్‌పై ప్రస్తుత అమానుష దాడిని అమెరికా ఎందుకు ప్రారంభించింది అనే దానికి సహేతుక, తార్కిక, విశ్వసనీయ కారణాలను కనుగొనడం కష్టం. ఇరాన్‌పై యుద్ధానికి వెళ్లడాన్ని ట్రంప్ సమర్థించుకుంటూ, ఆయన తడవకో కారణం చెబుతున్నాడు. అవి పరస్పర విరుద్ధంగా ఉంటున్నాయి. నిజమైన కారణాలు ఏమై ఉండవచ్చు? వీటిపై అనేక ఊహాగానాలు. బరాక్ ఒబామా ప్రభుత్వం ఒసామా బిన్ లాడెన్‌ను తుదముట్టించి అమెరికా ప్రజల మెప్పు పొందినట్టే, ఖమేనీని హతమార్చి, స్వదేశీయుల నుంచి మరింత ఘనమైన ప్రశంసలు పొందాలనే ఆకాంక్షే ఈ యుద్ధానికి ట్రంప్‌ను ప్రేరేపించిందన్నది నేను విన్న ఆ ఊహాగానాలలో ఒకటి. గాజాలో ఒక 'రివియెరా' (సముద్ర తీరంలో విలాసవంతమైన పర్యాటక కేంద్రం)ను అభివృద్ధిపరచడం ద్వారా కుటుంబ సిరి సంపదలను ఇతోధికంగా పెంపొందించుకోవాలనే పేరాశతోనే ఇరాన్‌కు వ్యతిరేకంగా, నెతన్యాహు అభీష్టాన్ని నెరవేర్చేందుకు ట్రంప్ సమ్మతించాడని మరి కొందరు వాదిస్తున్నారు. ఇరాన్‌కు వాటిల్లే భారీ విధ్వంసం, ఇరానియన్ల అష్టకష్టాలు చూసి ఆనందించాలనే దుగ్ధ ఉండవచ్చు. ఇరాన్ చమురు నిక్షేపాలు, పెట్రోలియం ఉత్పత్తుల సదుపాయాలను స్వాధీనం చేసుకుని వాటిని తన ఆశ్రితులకు అప్పగించడం మరో లక్ష్యం. దురహంకారం, దురాశల హానికరమైన కలయికతోనే ఇరాన్‌కు వ్యతిరేకంగా భయంకరమైన యుద్ధానికి ట్రంప్ ఆదేశించారు. పోటెత్తిన ఈ దౌష్ట్యానికి ఖమేనీ ప్రభుత్వాన్ని సమర్థిస్తున్న వారితో పాటు వ్యతిరేకిస్తున్న ఇరానియన్లు కూడా ఒకేరీతిలో నలిగిపోతున్నారు. నివాస ప్రదేశాలు, దుకాణాలు, కార్యాలయాలు, చరిత్రాత్మక భవనాలు, సాంస్కృతిక కేంద్రాలపై విచక్షణారహిత భయానక దాడులలో వేలాది ఇరానియన్లు హతమయ్యారు. లక్షల సంఖ్యలో అమాయకులు నిరాశ్రయులయ్యారు. లెబనాన్ లోని పలు పట్టణాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో లక్షలాది ప్రజలు ఆప్తులు, ఆస్తులు కోల్పోయి అల్లాడిపోతున్నారు. పశ్చిమాసియా సమస్తం అతలాకుతలమైపోతోంది. చమురు మార్కెట్లు ఇప్పటికే కుదేలయిపోయాయి.

ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత సంభవించిన అతిపెద్ద ప్రపంచ సంక్షోభమే ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ యుద్ధం. ఈ భయంకర సంఘర్షణను ప్రారంభించిన, ఎగదోస్తున్న వారిలో మంచి మనుషులు ఎవరూ లేరు. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా నాయకులు అందరూ పాపకర్ములే. అమాయకులను నిర్దయగా హతమార్చేందుకు, ఎదుటి పక్షం వారి బతుకులను నరకప్రాయం చేసేందుకు వెనుకాడని దుష్టులే. అయితే ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాలను సమాన శక్తులుగా పరిగణించకూడదు. వాటి విధ్వంసక సామర్థ్యాలు వేరువేరు.

ఇజ్రాయెల్‌తో పోల్చితే ఇరాన్‌కు ఉన్న సైనిక సామర్థ్యం చాలా చాలా తక్కువ. అమెరికా విషయానికి వస్తే మానవాళి చరిత్రలోనే అది అత్యంత బలమైన సైనిక శక్తి. ఇరాన్‌ను ఈ సంఘర్షణలో పూర్తిగా అమాయక బాధితురాలుగా భావించలేము. అయితే ఈ మహాపాపంలో నెతన్యాహు నేతృత్వంలోని ఇజ్రాయెల్, ట్రంప్ ఆధ్వర్యంలోని అమెరికాకు చాలా పెద్ద భాగస్వామ్యం ఉన్నది. వారే ఈ మహాపాపానికి ప్రధాన బాధ్యులు, పశ్చిమాసియా సంక్షోభంలో మహాపరాధులు.

# అడకత్తెరలో గల్ఫ్ దేశాలు!

దశాబ్దాలుగా, ఈ గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్ (జీసీసీ) దేశాలు అస్థిరస్థితిలోనే ఉన్నాయి. ఇరాక్ యుద్ధం ప్రభావం నుంచి అవి నేటికీ పూర్తిగా కోలుకోలేదు. సద్దాం హుస్సేన్‌ను అధికారం నుంచి తొలగిస్తే షియా ప్రజలు ఎక్కువగా ఉన్న ఇరాక్ క్రమంగా ఇరాన్ ప్రభావంలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని సౌదీ అరేబియా నాయకులు నాటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌కు నచ్చచెప్పడానికి చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఇప్పుడు ఈ గల్ఫ్ దేశాలు కొన్ని దశాబ్దాలుగా భయపడుతూ వచ్చిన పరిస్థితే నిజమయ్యింది. తొమ్మిదికోట్ల జనాభాతో అనేక జాతులతో కూడిన ఇరాన్ అస్థిరత అంచులకు చేరుతున్నది. సున్నీ ఆధిపత్యం ఉన్న అరబ్ దేశాలకూ షియా దేశమైన ఇరాన్‌కూ మధ్య ఈ ఉద్రిక్తతలకు మతపరమైన కారణాలు క్రీ.శ. 7వ శతాబ్దంలోనే మొదలయ్యాయి. మహమ్మద్ ప్రవక్త తర్వాత నాయకత్వం ఎవరికి దక్కాలి అనే ప్రశ్నతో ఈ విభేదాలు మొదలయ్యాయి. సరైన వారసుడు ఇమామ్ అలీ అని నమ్మిన అనుచరులను 'షియత్ అలీ' ('షియా') అని పిలుస్తారు. ఆయన కుమారుడు ఇమామ్ హుస్సేన్ కర్బలావద్ద క్రీ.శ.680లో యాజిద్ సైన్యం చేతిలో మృతి చెందడం ఈ విభేదాన్ని ఇంకా తీవ్రతరం చేసింది. దీంతో సున్నీలకు ('సున్నహ్' సంప్రదాయాన్ని అనుసరించేవారు), షియాలకు మధ్య దూరం మరింత పెరిగింది. 16వ శతాబ్దంలో సఫావిద్ సామ్రాజ్య పాలనలో ఇరాన్ అధికారికంగా 'ట్వెల్వర్ షియా' దేశంగా మారింది. షియా ప్రజలు ఇరాక్, అజర్‌బైజాన్, బహ్రెయిన్, సిరియా, లెబనాన్, యెమెన్, సౌదీ అరేబియా, ఇండియా, పాకిస్థాన్ దేశాలలో కూడా గణనీయంగా నివసిస్తున్నారు.

షియాసున్నీల మధ్య వైరం 20వ శతాబ్దం దాకా కూడా కొనసాగింది. సౌదీ అరేబియా, ఇరాన్ దేశాలూ రెండూ ఇస్లాం సామ్రాజ్య ('ఉమ్మా') నాయకత్వం కోసం పోటీ పడ్డాయి. సౌదీ అరేబియా జీసీసీ దేశాలకు నాయకత్వం వహిస్తూనే, 57 దేశాలతో కూడిన 'ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోపరేషన్' (ఓఐసీ) దేశాల్లో కూడా కీలక హోదా సాధించింది. ముఖ్యంగా ఇరాన్ ప్రభావాన్ని నిలువరించే దిశగానే దాని ఈ ప్రయత్నాలన్నీ కొనసాగాయి. మరోవైపు, 1979 విప్లవం తర్వాత ఇరాన్ పలు ముస్లిం సమస్యలతో పాటు పాలస్తీనా సమస్యను కేంద్రంగా చేసుకుని వాదిస్తూ ఇస్లాం సామ్రాజ్య నాయకత్వ స్థానంలో తనను నిలుపుకునే ప్రయత్నం చేసింది. సున్నిషియా ఉద్రిక్తతలు ఆ ఇరుపక్షాల జనాభా సమాన స్థాయిలో ఉన్న ఇరాక్, లెబనాన్, సిరియా, యెమెన్ దేశాల్లో తరచుగా చెలరేగాయి. సౌదీ అరేబియా ఇరాన్‌లు ఎక్కడా ప్రత్యక్షంగా యుద్ధం చేసుకోకపోయినా, ఈ సున్నీషియా ఉద్రిక్తతలు చెలరేగిన దేశాల్లో భిన్న పక్షాలకు మద్దతు ఇస్తూ పరోక్ష యుద్ధాలు చేశాయి. జీసీసీ దేశాల్లో అమెరికా సైనిక స్థావరాలు ఉండటం కూడా ఇరాన్‌కు కోపం తెప్పిస్తున్న మరో ముఖ్యమైన అంశం. తమ దేశాన్ని కట్టడి చేసేందుకే అమెరికా ఈ వ్యూహాన్ని పాటిస్తున్నదని ఇరాన్ నమ్మకం. ప్రస్తుత యుద్ధానికి మూల కారణం పాలస్తీనా అంశంపై ఇరాన్‌ఇజ్రాయెల్‌ల మధ్య రాజుకున్న వైరమే. ముస్లిం సామ్రాజ్యం ('ఉమ్మా')పై ఆధిపత్యం కోసం తన ప్రయత్నాల్లో భాగంగా పాలస్తీనా అంశంపై ఇరాన్ మాట్లాడుతూ వచ్చింది. ఈ విషయంలో ఇరాన్ వాదనలనూ, దాని అణ్వాయుధ లక్ష్యాలనూ ఇజ్రాయెల్ తన ఉనికికే ముప్పుగా భావించింది. 2023 అక్టోబర్ 7 దాడుల తర్వాత హమాస్, హెజ్‌బొల్లాలను ఇజ్రాయెల్ అణచివేయడంతో ఆగకుండా, ఇరాన్ వైపు కదలింది. ఇరాన్ మీద పైచేయి సాధించడానికి ఇదే అదనుగా భావించింది. ఈ ఘర్షణ జీసీసీ దేశాల పాలిట ప్రమాదకరంగా మారింది. అమెరికాఇజ్రాయెల్ దేశాలకూ, ఇరాన్‌కూ మధ్య యుద్ధం జరుగుతుందనీ, దాని ప్రతికూల ప్రభావం తమ ప్రాంతంపై పడుతుందనీ ఈ దేశాలు ఎప్పటినుంచో భయపడుతున్నాయి. అమెరికాఇజ్రాయెల్‌తో దీటుగా ఇరాన్ ప్రతిదాడి చేయలేకపోవచ్చు. కానీ జీసీసీ దేశాల్లోని ప్రజాజీవనంపైన, వ్యాపారాలపైనా ఇరాన్ కలిగిస్తున్న నష్టం అపారం. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేస్తే అందుకు ప్రతిగా ఇరాన్ తమపై దాడి చేస్తుందని జీసీసీ దేశాలు ముందే అంచనా వేశాయి. ముఖ్యంగా తమ ప్రధాన ఆదాయ వనరులైన ఆయిల్, గ్యాస్ స్థావరాలపై దాడులు జరుగుతాయని అవి భయపడుతూనే ఉన్నాయి. హోర్ముజ్ జలసంధిని ముడి చమురు, గ్యాస్ ఎగుమతులకు పనికిరాకుండా చేయడమన్నది ఇరాన్ కీలక వ్యూహం. జీసీసీ దేశాలు ఆ విపత్తును ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయంగా పైప్‌లైన్‌లు నిర్మించడానికి గతంలో ప్రయత్నించాయి, కానీ పూర్తిగా సఫలం కాలేదు. ఇరాన్ చిన్నచిన్న స్పీడ్‌బోట్లను గుంపులు గుంపులుగా ఉపయోగిస్తూ శత్రు నౌకలకు, చమురు ట్యాంకర్లకు నష్టం కలిగిస్తున్నది. యుద్ధంవల్ల నష్టాన్ని భరించే సామర్థ్యం ఇరాన్‌తో పోలిస్తే గల్ఫ్ దేశాలకు చాలా తక్కువ. ఆయిల్‌గ్యాస్ వ్యాపారాలు దెబ్బతిని, పర్యాటకుల రాక తగ్గి, షాపింగ్ మాల్సూ హోటళ్లూ ఖాళీ అయి, ఆ దేశాల్లో భద్రత లేదన్న చెడ్డపేరు పెరిగిపోతుంటే ఆ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. అలాగని ఇరాన్ పట్ల ప్రతీకారం తీర్చుకునే శక్తి కూడా వాటికి లేదు.

# ఆధ్యాత్మిక కేంద్రాలుగా టిటిడి ఆలయాలు

తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఆలయాలను అత్యంత అధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టిటిడి బోర్డు సభ్యులకు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు అత్యాధునిక సీసీ కెమెరాలు, ఫేస్ రికగ్నిషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తిరుమలలో ఇప్పటికే ఈ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భవిష్యత్తులోనూ కాలుష్యానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.తిరుమలలో పర్యటించిన సీఎం.. శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బోర్డు సభ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదన్నారు. ముందస్తుగానే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి శ్రీవారి దర్శనం పూర్తి చేసుకొని తిరుగుప్రయాణం అయ్యే వరకు వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. మరిన్ని ఆలయాల నిర్మాణం ద్వారా భక్తి భావాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్నదానం, ప్రాణదాన టస్టు సేవలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ప్రాణదానం ట్రస్టు సేవలను విస్తరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎం సూచించారు. శ్రీవారి సేవలో పాల్గొనే సేవకులకు వారి నైపుణ్యానికి తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి, వారి సేవలను తితిదే పరిధిలోని అన్ని ఆలయాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తితిదేలో అమలు చేస్తున్న విధానాలు దేశంలోని ఇతర ఆలయాలకు మార్గదర్శకాలుగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా క్యూలైన్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

# పశు పోషకులకు ఊరట

పశుసంవర్ధక రంగానికి ఏపీ సర్కార్ భారీ ఊరట కల్పించింది. పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపునిచ్చింది. భవన అనుమతుల రుసుములో సడలింపులు చేసింది. ఈ సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం మాట్లాడారు. రాష్ట్రంలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ పశు పోషకులు, చిన్నరైతులకు పెద్దఎత్తున ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీలోని పట్టణ స్థానిక సంస్థలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్, డెవెలప్‌మెంట్ ఛార్జీలు మినహాయింపునిచ్చినట్లు మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని మంత్రి చెప్పుకొచ్చారు. ఈ నిర్ణయంతో మరింత మందికి స్వయం ఉపాధి, సమృద్ధి లభిస్తుందని వెల్లడించారు. గత జూన్‌లో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఫుడ్ సేఫ్టీలో అత్యాధునిక పరిశోధన శాల

కొద్దికాలం వ్యవధిలోనే తిరుమలలో ఫుడ్ సేఫ్టీ పరిశోధన శాలను ప్రారంభించామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ పరిశోధనశాలలో అనేక పరీక్షలు చేసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పాలు, నెయ్యి, నూనెతో పాటు ముడి సరుకుల నాణ్యతను పరీక్షించవచ్చని చెప్పుకొచ్చారు. తిరుమలలో ప్రతిష్టాత్మకంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ల్యాబ్‌ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని 2024లో ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుందని తెలిపారు. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతిలో స్టేట్ ఫుడ్ ల్యాబ్‌కి అదనంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ప్రస్తావించారు. శనివారం తిరుమలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.25 కోట్లతో నిర్మించిన ఈ పరిశోధన శాలలో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని వెల్లడించారు. ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ఈ పరిశోధన శాల పని చేస్తోందని వివరించారు. అప్పటి వరకు అనాలిసిస్ జరుగుతునే ఉంటుందని తెలిపారు. మూడు నెలల్లో గుంటూరు, వైజాగ్‌లో పరిశోధన శాలలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో వివిధ ప్రాంతాల్లో 11 స్టేట్ ఫుడ్ ల్యాబ్‌లను ఆధునికీకరించామని అన్నారు. నాణ్యతలో ఎక్కడ రాజీపడ బోమని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# వ్యవసాయ అసిస్టెంట్ల బదిలీలు..

హైకోర్టు ఆదేశాల మేరకు ఈ రెండు జిల్లాల్లోని ఉద్యోగులకు తాజాగా కౌన్సెలింగ్ నిర్వహించి, బదిలీల ప్రక్రియను చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం కృష్ణా జిల్లాలో 103 మంది, కర్నూలు జిల్లాలో 106 మందికి బదిలీలు జరగనున్నాయి. గతంలో నిర్వహించిన బదిలీల ప్రక్రియలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అధికారులు సరిగా పాటించలేదని, తాము ఇచ్చిన ఆప్షన్లను పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపిస్తూ పలువురు వ్యవసాయ అసిస్టెంట్లు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సింగిల్ జడ్జి.. తాజాగా కౌన్సెలింగ్ జరపాలని తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీలును విచారించిన డివిజన్ బెంచ్ కూడా సింగిల్ జడ్జి తీర్పును సమర్థిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగులు గతంలో ఇచ్చిన ఆప్షన్ల ఆధారంగానే బదిలీలు చేపట్టాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోర్టు స్పష్టం చేసింది. వారు కోరుకున్న స్థానాన్ని కేటాయించలేకపోతే, అందుకు గల కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఆదేశించింది. కొత్త బదిలీల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఉద్యోగులను ప్రస్తుతం పనిచేస్తున్న చోటనే కొనసాగించాలని, మొత్తం ప్రక్రియను మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించింది. రాష్ట్రంలో గత ఏడాది జూన్ నుంచి ఉద్యోగుల బదిలీలపై నిషేధం అమల్లో ఉంది. అయినప్పటికీ, హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈ ప్రత్యేక కేసుకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. త్వరలో స్వర్ణగ్రామం, స్వర్ణ వార్డు విభాగం డైరెక్టర్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేయనున్నారు. ఆ తర్వాత కృష్ణా, కర్నూలు జిల్లాల కలెక్టర్లు బదిలీల ప్రక్రియను పూర్తి చేస్తారు.

# దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి ముప్పు? ..

తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపుల పర్వం ఇప్పుడు న్యాయస్థానానికి చేరింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని తన పిటిషన్ లో ఆయన కోర్టును కోరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ తరపున సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విషయాన్ని ఏలేటి తన పిటిషన్‌లో ప్రధానంగా ప్రస్తావించారు. ఒక పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి, మరో పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయడం పక్కాగా ఫిరాయింపు కిందికే వస్తుందని ఆయన పేర్కొన్నారు.

నామినేషన్ పత్రాలనే ఆధారంగా తీసుకుని దానం నాగేందర్‌పై తక్షణమే అనర్హత వేటు వేయాలని ఏలేటి డిమాండ్ చేశారు. అంతేకాకుండా, పార్టీ మారినప్పటి నుంచి ఆయన ఎమ్మెల్యేగా పొందుతున్న జీతభత్యాలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు స్వీకరించింది. దీనిపై సోమవారం విచారణ చేపట్టే అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణలో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు దగ్గరైన నేపథ్యంలో, దానం నాగేందర్ కేసులో హైకోర్టు ఇచ్చే తీర్పు మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేల భవిష్యత్తును కూడా శాసించే అవకాశం ఉంది.

# ఈతకు వెళ్లి యువకుడి మృతి





## గోపాలనగరంలో విషాదంలిమృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

**నందిపత్రిక - ప్యాపిలి** ప్యాపిలి మండలం గోపాలనగరం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికులను కలిచివేసింది. గోపాలనగరం గ్రామానికి చెందిన చాకలి ఎర్రగొండ వెంకట కృష్ణ (32), శుక్రవారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో ఊటకొండ గ్రామంలోని చెరువుకు ఈత కోసం వెళ్లారు. అయితే నీటి లోతును అంచనా వేయలేకపోవడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యారు. శుక్రవారం నుండి స్థానికులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేకపోయింది. శనివారం ఉదయం 10:45 గంటల సమయంలో వెంకట కృష్ణ మృతదేహం నీటిపై తేలడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తహశీల్దార్ కార్యాలయ వర్గాలు ఘటనపై వివరాలు సేకరించి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున భరోసా కల్పించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ఎమ్మెల్యే కోట్ల పరామర్శ:** వెంకట కృష్ణ మరణ వార్త తెలిసిన వెంటనే డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ వద్ద ఉన్న మృతదేహానికి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిండు నూరేళ్లు బ్రతకాల్సిన యువకుడు అకాల మరణం చెందడం ఎంతో విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ దుర్ఘటనపై స్పందిస్తూ, వేసవి కాలం మరియు సెలవు దినాల్లో యువత, చిన్న పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తెలియని లోతుల్లోకి వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ప్రతాప్,దామోదర్ పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను వంచించిన కూటమి ప్రభుత్వం
## 10 వేల పోస్టులతో ఏడాది పొడవున షెడ్యూలతో మాయాజాలం




**కర్నూలు నంది పత్రిక ...** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మరొకసారి మోసగించిందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు విమర్శించారు. శనివారం నాడు స్థానిక సి ఆర్ భవన్ నందు నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు బిసన్న తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు నారా లోకేష్ ప్రతి మీటింగ్ లో రాష్ట్రంలో దాదాపు 2 లక్షల 30 వేల పోస్టులు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నాయని మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి వాటిని భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కుటుంబం ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కసరత్తు పేరుతో కాలయాపన చేస్తూ దాదాపు రెండు సంవత్సరాల తర్వాత కేవలం 10060 పోస్ట్ లకి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి వీటిని కూడా ఏడాది పొడవునా నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు ఈ లెక్కన 2 లక్షల 30 వేల పోస్ట్ లకి నోటిఫికేషన్ గాలికి వదిలేసినట్టేనా అని? ఆయన ప్రశ్నించారు ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి సంవత్సరం జనవరి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి దాన్ని మార్చి నెలకు మార్చి ఇప్పుడు జాబ్ క్యాలెండర్ లో 3004 పోస్టులు సెప్టెంబర్ 15న నోటిఫికేషన్ ఇస్తామని చెప్పడం డీఎస్సీ అభ్యర్థులను మోసగించడమే అన్నారు , ప్రభుత్వ శాఖల కాళీ పోస్టులే కాకుండా రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం అంకెల గారడితో మాయమాటలతో నిరుద్యోగులను మోసగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు జాబ్ క్యాలెండర్ పైన ఏఐవైఎఫ్ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా జనవరి 30న చలో విజయవాడకు కార్యక్రమం నిర్వహిస్తే ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని పత్రికల ద్వారా తెలియజేయడంతో ఎంతో ఆశతో వేలాది పోస్టులతో జాబ్ క్యాలెండర్ వస్తుందని ఎదురుచూస్తున్న నిరుద్యోగులను కేవలం10060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి మరొక్కసారి నిరుద్యోగులను దగా చేశారని, కనీసం 50 వేల పోస్టులతో అయినా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు నిరుద్యోగులను మాయమాటలతో దగా చేస్తున్న కూటమి ప్రభుత్వ మెడలు వంచి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మొత్తం పోస్టులపై శ్వేత పత్రం విడుదల చేసి ప్రస్తుతం కనీసం 50 వేల పోస్టులతో అయినా జాబ్ క్యాలెండర్ సాధించుకోవడానికి మార్చి 25వ తేదీన ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనలకు పిలుపునివ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నిరుద్యోగులు యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు అఖిల్, శివ, జస్వంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద మసీదుగా 'హజ్రత్ మౌలానా యూసుఫ్ సాహెబ్' మసీదు





## రూ. 25 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం విరాళాలు అందించాలని 'ముల్ల హుస్సేన్ సాహెబ్' పిలుపు
## కర్నూలులో వైభవంగా రంజాన్ ప్రార్థనలు.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ముస్లిం సోదరులు

**కర్నూలు నంది పత్రిక......**కర్నూలు నగరంలోని ముజఫర్ నగర్‌లో వెలిసిన హజ్రత్ మౌలానా యూసుఫ్ సాహెబ్ రహమతుల్లాహి అలైహి (వక్ఫ్ బోర్డు) మసీదులో రంజాన్ పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఫ్తి ఖలీల్ అహ్మద్ నమాజ్ చదివించి, లోక కల్యాణం కోసం ప్రత్యేక దువా చేశారు.

**నిర్మాణ రంగంలో సరికొత్త రికార్డు: ముల్ల హుస్సేన్ సాహెబ్**ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి ముల్ల హుస్సేన్ సాహెబ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మసీదు నిర్మాణ విశేషాలను వివరించారు. “2021లో ప్రారంభమైన ఈ మసీదు నిర్మాణ పనులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకుంటున్నాయి. సుమారు 25 కోట్ల రూపాయల భారీ అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు, కర్నూలు గర్వించదగ్గ కట్టడంగా నిలవబోతోంది. ఇప్పటివరకు రూ. 2.5 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి. ఈ మహత్కార్యం త్వరగా పూర్తి కావాలంటే ప్రతి ముస్లిం సోదరుడు, దాతలు ఉదారంగా స్పందించి తమ వంతు సహాయ సహకారాలు అందించాలి.“ అని ఆయన పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ యంత్రాంగానికి కృతజ్ఞతలు**

గవర్నమెంట్ ఖాజీ మౌలానా ఇస్మాయిల్ సాబ్ మాట్లాడుతూ.. నగరవాసులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ప్రశాంతంగా జరిగేలా సహకరించిన పోలీస్ శాఖకు, మున్సిపల్ అధికారులకు మరియు ప్రభుత్వ యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**కమిటీ సభ్యుల పర్యవేక్షణ**

ఈ కార్యక్రమాన్ని మసీదు కమిటీ సభ్యులు అత్యంత క్రమశిక్షణతో పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

అధ్యక్షులు: అబ్దుల్ హమీద్
ఉపాధ్యక్షులు: కాశిం మియా
ప్రధాన కార్యదర్శి: ముల్ల హుస్సేన్ సాహెబ్
ఉపకార్యదర్శి: ఖాజా మియా
కోశాధికారి: దీ. నూర్ అహ్మద్

కమిటీ సభ్యులు: అబ్దుషుకూరు, అబ్దుల్లా, రషీద్ మియా, ఖాజా బాషా, ఖాజా , డి. మహబూబ్ బాషా, షేక్ ఫిరోజ్ మరియు ఇతర సభ్యులు ఈ వేడుకల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు.

## వన్డే వరల్డ్ కప్‌కు సీఈవో, సీఓఓల నియామకం

2027లో జరగనున్న ఐసీసీ పురుషుల వన్డే ప్రపంచకప్‌కు సంబంధించి కీలక నియామకాలు జరిగాయి. టోర్నమెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా కొండిసా గ్వెన్యా, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ)గా ఎడ్వర్డ్ ఖోజా నియమితులయ్యారు. ఈ విషయాన్ని స్థానిక ఆర్గనైజింగ్ కమిటీ (ఎల్‌ఓసీ) శనివారం అధికారికంగా ప్రకటించింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు ఈ మెగా టోర్నీకి సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ నియామకాలపై ఆర్గనైజింగ్ కమిటీ బోర్డు ఛైర్మన్ ట్రెవర్ మాన్యువల్ హర్షం వ్యక్తం చేశారు. “కొండిసా, ఎడ్వర్డ్‌లకు స్వాగతం. ఇంత భారీ క్రీడా ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించగల నైపుణ్యం, అనుభవం వారికి ఉన్నాయి. వారి సామర్థ్యంపై మాకు పూర్తి నమ్మకం ఉంది“ అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామక ప్రక్రియకు మద్దతిచ్చిన క్రికెట్ సౌత్ ఆఫ్రికాకు, ఆమోదం తెలిపిన అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. 2027 అక్టోబర్, నవంబర్ నెలల్లో ఈ 14వ ఎడిషన్ వన్డే ప్రపంచకప్ జరగనుంది. 2003 తర్వాత దక్షిణాఫ్రికా, జింబాబ్వేలు ఈ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ఇది రెండోసారి కాగా, నమీబియా తొలిసారి

# శ్రీ సీతా రామ కళ్యాణ మహోత్సవము.



**బేతంచెర్ల మార్చి 21 ( నందిపత్రిక ).** నంద్యాలజిల్లా బేతంచెర్లమండలం హనుమంత రాయుని కొట్టాల (హెచ్. కొట్టాల) గ్రామమునందు స్వస్త్రిశ్రీ పరాభావ నామ సంవత్సర శుద్ధ నవమీలు (శ్రీరామ నవమి) 27/3/2026 శుక్రవారంఉదయం 10గంటల 40నిమిషముల నుండి 12గంటలవరకు అభిజిత్ లగ్న శుభ పుష్కరాంశము నందు అయోధ్య నగరాధీషులు శ్రీ దశరథ మహారాజుగారి జ్యేష్ట పుత్రుడు అఖిలాండ కోటిబ్రహ్మాండ నాయకుండు లోకోద్ధర జనితుండగు చి.శ్రీశ్రీశ్రీ రామ చంద్ర స్వామి అనువరుణకు, మిధిలానగరాధీశులు శ్రీ జనక మహారాజులగారి గారాలకూతురు అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి సత్య స్వరూపిణి శ్రీజనక మహారాజుగారి ఏకైక పుత్రిక చి.కుం.సౌ సీతాదేవి అను వధూమణిని ఇచ్చి,భగవత్కళ్యాణ మహోత్సవము మంగళ వాయిధ్యముల మధ్య జరుపుటకు నిశ్చయించదమైనది.కావున భక్తాదులందరూ శ్రీస్వామివారి కళ్యాణముతిలకించి భగవత్కృపకు పాత్రులగుదురని హెచ్.కొట్టాల గ్రామ ప్రజలు గ్రామ రైతుసంఘం వారు కోరారు.యండూరి మురళీ మోహన్ ధర్మ పత్నిఅరుణకుమారి, యండూరిసూరజ్ చౌదరి ధర్మపత్ని ప్రజ్ఞ చౌదరి మరియు గుర్రం సాయికృష్ణ ధర్మ పత్ని ప్రవల్లిక,ఈదాతలు కళ్యాణమును జరిపింతురు.అలాగే 27/3/2026 శుక్రవారంసాయంత్రం 4గంటలకు శ్రీ స్వామివారి గ్రామోత్సవము,పానక పందేరము నిర్వహింతురు శుక్రవారం రాత్రి 12 గంటలకు శ్రీచౌడేశ్వరీదేవి జ్యోతి మహోత్సవము ఊరేగింపు జరుగును. హెచ్.కొట్టాల గ్రామప్రజలు గ్రామ రైతుసంఘం ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహింతురు.కనుక శ్రీ సీతా రామ కళ్యాణ మహోత్సవములో ప్రజలందరూ పాల్గొని జయ ప్రదం చేయుదరని నిర్వాహక కమిటీ వారు కోరారు.

## శ్రీ సీతా రామ కళ్యాణ మహోత్సవములో భాగంగా. హెచ్ కొట్టాలలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు.



**బేతంచెర్ల మార్చి 21 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం హెచ్. కొట్టాల గ్రామంలో శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా, 28/3/2026 శనివారం ఉదయం 8 గంటలకు,రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించ బడును.మొదటి బహుమతి 35 వేల రూపాయలు, రెండవ బహుమతి 25 వేల రూపాయలు,మూడవ బహుమతి 15 వేల రూపాయలు, నాల్గవ బహుమతి 5 వేల రూపాయలును గెలుపొందిన వారికి బహుకరించబడును.ఈ కబడ్డీ పోటీలలో పాల్గొన దలచిన టీం వారు 27/3/2026 శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో హెచ్. కొట్టాల గ్రామ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు 5వందల రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి, టీం పేరును నమోదు చేసుకొన వలయును.శనివారం రాత్రి ఆర్కెస్ట్రా ప్రోగ్రాం నిర్వహించ బడునని గ్రామ ధర్మకర్త ఉన్నం రామచంద్రారెడ్డి,గ్రామ సర్పంచ్ బి. వెంకట లక్ష్మమ్మ మరియు హెచ్. కొట్టాల గ్రామ రైతుసంఘం, గ్రామ ప్రజలు ఆహ్వానిస్తూ కార్య క్రమములను నిర్వహించు చున్నారు.

## ఈద్గా ప్రాంగణంలో ముస్లిమ్స్ ప్రత్యేక ప్రార్థనలు.



**బేతంచెర్ల మార్చి 21 ( నందిపత్రిక ).** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని బేతంచర్ల పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలో శనివారం జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో డోన్ నియోజక వర్గ శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తనయుడు,యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు హృదయ పూర్వక “ఈద్ ముబారక్“ శుభాకాంక్షలు తెలియజేశారు.

## డోన్ ఈద్గాలో ఘనంగా రంజాన్ ప్రార్థనలు: పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి



**నంది పత్రిక -డోన్** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని డోన్ పట్టణంలోని ఈద్గా ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. శనివారం ఉదయం జరిగిన ప్రత్యేక ఈద్ ప్రార్థనల్లో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి పాల్గొని, ముస్లిం సోదరులకు హృదయపూర్వక 'ఈద్ ముబారక్' శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో మత సామరస్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ముస్లిం సోదరుల ఐక్యత, క్రమశిక్షణతో కూడిన నమాజ్ దేశానికి శాంతిని, ఐక్యతను చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసి మెలిసి జీవించినప్పుడే నిజమైన శాంతి సాధ్యమవుతుందని, రంజాన్ పండుగ మానవత్వానికి, ప్రేమకు ప్రతీక అని కొనియాడారు. ఈ పండుగ ప్రతి ఇంటిలో సుఖశాంతులను నింపాలని, సమాజంలో పరస్పర గౌరవం, సోదరభావం మరింత బలపడాలని కోరుకున్నారు. ముస్లిం సోదరులు సముదాయంగా నమాజ్ నిర్వహించి, ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యే స్థానికులతో కలిసి కాసేపు గడిపి, చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ముస్లిం మత పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు మరియు భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఎక్మోతో ప్రాణాలు నిలబెట్టిన కిమ్స్ ఐకాన్ వైద్యులు

**- అమ్మోనియాతో ఊపిరితిత్తులకు, కళ్లకు రసాయన గాయం**

**- 15 రోజుల పాటు సాహోపేతమైన చికిత్స**



**విశాఖపట్నం, నంది పత్రిక.....**పని ప్రదేశంలో జరిగిన బ్లాస్ట్ ప్రమాదంతో పాటు అమ్మోనియా వాయువు, ఆవిరి ప్రభావానికి గురై తీవ్రంగా గాయపడిన 37 ఏళ్ల వ్యక్తికి కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి వైద్యులు అత్యాధునిక ఎక్మో చికిత్సతో ప్రాణాలు కాపాడారు. చికిత్సనందించిన ఇంటర్నల్ మెడిసిన్ డాక్టర్. రవి కన్నా వివరాలను వెల్లడించారు. పని చేస్తున్న ఫ్యాక్టరీలో జరగిన ప్రమాదం తర్వాత అపస్మారక స్థితిలో ఆసుపత్రికి తీసుకురాగా కడుపు భాగం, గ్రోయిన్ మరియు పెరినియం ప్రాంతాల్లో లోతైన రసాయన గాయాలు, రెండు కళ్లలో కార్నియా మబ్బు, కుడి చేతి హ్యూమరస్ ఎముక విరగడం గుర్తించారు. శ్వాసనాళం తీవ్రమైన వాపుతో శ్వాసకోశ వైఫల్యం ఏర్పడటంతో బ్రోంకోస్కోపీ పరీక్షలో గ్రేడ్–3 ఇన్హలేషన్ గాయం ఉన్నట్లు తేలింది. రోగిలో కార్బన్ డైఆక్సైడ్ స్థాయిలు పెరిగి, ఆక్సిజన్ స్థాయిలు తగ్గిపోవడంతో వెంటనే వివి ఎక్మో (వీనో–వీనస్ ఎక్స్ట్రా కార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్) విధానాన్ని వివిఫ్–విజె కాన్ఫిగరేషన్ద్వారా ప్రారంభించారు. ఈ విధానం ద్వారా రోగికి తాత్కాలికంగా ఊపిరితిత్తుల పనితీరుకు సహాయపడుతూ శరీరానికి ఆక్సిజన్ అందించారు. నెబ్యులైజ్డ్ హెపరిన్, స్టెరాయిడ్ చికిత్సతో పాటు శ్వాసనాళాల శుభ్రపరచడం, కాలిన గాయాలకు చికిత్స అందించారు. అలాగే శ్వాసనాళాల్లో పేరుకుపోయిన మలినాలను తొలగించేందుకు తరచుగా బ్రోంకోస్కోపిక్ క్లీనింగ్ నిర్వహించారు. కడుపు కింద భాగం నుండి తోడ, కాలుకి తీవ్రంగా కాలింది. కాలిన గాయాలకు క్రమం తప్పకుండా డ్రెస్‌లు చేయగా, అదృష్టవశాత్తూ చర్మ మార్పిడి శస్త్రచికిత్స అవసరం రాలేదు. రోగి పరిస్థితి క్రమంగా మెరుగుపడటంతో ఐదవ రోజుకే ఎక్మో నుంచి బయటకు తీసి, 15వ రోజున డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం రోగి కంటి చూపు కొంతవరకు మెరుగుపడుతోంది అని వైద్యులు తెలిపారు. డా. రవి కన్నా, ఇంటెన్సివిస్ట్ డా. రవి కృష్ణ ఆధ్వర్యంలో పల్మనాలజిస్ట్ డా. ఫణీంద్ర, ప్లాస్టిక్ సర్జన్ డా. నితీష్ రెడ్డి, ఆఫ్తాల్మాలజిస్ట్ డా. సంధ్యలతో కూడిన బృందం చికిత్స అందించింది.

## రాష్ట్ర కురువ కార్పొరేషన డైరెక్టర్ రామకృష్ణ తండ్రి మృతదేహానికి నివాళులు అర్పించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక.....** అనారోగ్యంతో మృతి చెందిన రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ తండ్రి కురువ బజారి మృతదేహాన్ని ఎంపీ బస్తిపాటి నాగరాజు సందర్శించారు... గోనెగండ్ల మండలం గాజులదిన్నె గ్రామంలో బజారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ, మృతి గల అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు..

## బేతంచెర్లకు చెందిన ఇల్లూరు లక్ష్మయ్యకు రాష్ట్ర స్థాయి పదవి.



**బేతంచెర్ల మార్చి 21( నంది పత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల పట్టణం నకు చెందిన ఆర్య వైశ్య ప్రముఖులు ఇల్లూరు లక్ష్మయ్య రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా బేతంచెర్ల మండల ఆర్య వైశ్య సంఘం, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుండా గోపాల్, బచ్చు సుబ్రహ్మణ్యం,బళ్లాని సూర్య, కంగడ్డలజనార్ధన్, భీమిశెట్టిరాజేంద్ర కుమార్,అనుముల సుధీర్,కంగడ్డల రామ్మూర్తి, పసుపుల మనోహర్, మట్టా రాజేష్ మరియు రాష్ట్ర నలమూలల నుంచి విచ్చేసిన ఆర్యవైష్య ప్రముఖులు, స్థానిక ఆర్య వైష్యులు శనివారం బేతంచెర్ల పట్టణంలోగల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ మాత దేవస్థానం (అమ్మవారి శాల) నందు శనివారం అభినందన కార్యక్రమం నిర్వహించి, ఇల్లూరు లక్ష్మయ్యను సత్కరించారు. బేతంచెర్లలో ప్రముఖ పారిశ్రామిక వేత్త అయిన ఇల్లూరు లక్ష్మయ్య అంచెలంచలుగా ఎదిగి,రాష్ట్ర స్థాయి పదవి పొందటం పట్ల బేతంచెర్ల పారిశ్రామిక వేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినం



**కొత్తపల్లి - నంది పత్రిక:** మండలంలోని ముసలిమడుగు, శివపురం, ఎదురుపాడు, కొక్కెరంచ, దుద్యాల, నందికుంట, గువ్వలకుంట్ల, వీరాపురం, గ్రామాలతోపాటు కొత్తపల్లి గ్రామంలో శనివారం ముస్లీంలు భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదినం వేడుకలు జరుపుకున్నారు. ముస్లీంలు అత్యంత పవిత్రంగా జరుపుకొనే పండుగా. నెలరోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు (రోజా) ఆచరించిన అనంతరం నెలవంక శుక్రవారం కనపడడంతో శనివారం మండలం అంతట రంజాన్ ను జరుపుకున్నారు. ఉదయం ప్రత్యేక వస్త్రాలు ధరించి ఈద్గాహ్ ఈద్ నమాజ్ చేసి రంజాన్ వేడుకలు జరుపుకొన్నారు. ప్రత్యేక ప్రార్ధనలు, మత పెద్దలు ఉపమానాలు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ప్రపంచ కవితా దినోత్సవం ను పురస్కరించుకొని కవి సమ్మేళనం.

**బేతంచెర్ల మార్చి 21( నంది పత్రిక ).** ప్రపంచ కవితా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల రామకృష్ణ డిగ్రీ కాలేజీ స్వామి వివేకనంద ఆడిటోరియంలో జరిగిన కవి సమ్మేళనంలో అవధానములో విశేషంగా కృషి చేస్తున్న బేతంచెర్ల మండల ఎపి. మోడల్ స్కూల్ అధ్యాపకులు డాక్టర్ గంగుల నాగరాజుకు ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. పద్య కవిత్వంలో అప్పటి కప్పుడు గురువులపై, నంద్యాల జిల్లాపై, వచన కవితపై రాసిన కవితల పలుకులు అందరిని అలరించాయి. సరళ పదాలతో శ్రోతలను రాగ యుక్త పద్య ప్రవాహంతో ఆకట్టుకున్న అష్టావధాని, కవి డాక్టర్ గంగుల నాగరాజు పాత్రను స్తుతిస్తూ సన్మానం చేయడం జరిగింది. శని వారం జరిగిన ఈ కార్యక్రమంలో కళారాధన సంస్థ గుర్రాల రవి కృష్ణ, రామచంద్ర రావు, శ్రీనివా సమూర్తి , సహదేవుడు మరియు తదితర పట్టణ ప్రముఖులు కవులు, రచయితలు పాల్గొన్నారు.



## నంద్యాల అల్వార్ ఖాన్ ఈద్గాలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

**పాల్గొన్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్,మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.**



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 21 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని భీమవరం రాస్తాలో ఉన్న అల్వార్ ఖాన్ ఈద్గా మైదానంలో పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. నెల రోజుల పాటు నిష్టతో పాటించిన ఉపవాస దీక్షలు విరమించి, ముస్లిం సోదరులందరూ ఈద్గా వద్ద ప్రత్యేక ఈద్ నమాజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్,మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ ,భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి , సోదరభావానికి ప్రతీక అని అన్నారు. నంద్యాల జిల్లా ప్రజలందరూ కులమతాలకు అతీతంగా, ఐకమత్యంతో సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో వర్ధిల్లాలని అల్లాహ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు. నమాజ్ అనంతరం అక్కడకు చేరుకున్న ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని, పరస్పరం "ఈద్ ముబారక్" తెలుపుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , స్థానిక ముస్లిం మత పెద్దలు, యువకులు మరియు భారీ సంఖ్యలో మైనారిటీ ప్రజలు పాల్గొన్నారు



## ఈద్ పండుగ సందర్భంగా ఎస్ఆర్కే అభిమానుల సేవా కార్యక్రమం




**నంద్యాల నంది పత్రిక మార్చి 21:-** పవిత్రమైన ఈద్ పండుగను పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో ఎస్ఆర్కే తెలుగు అభిమానులు సేవా కార్యక్రమం నిర్వహించారు. భీమవరం రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ప్రార్థనలకు భారీగా వచ్చిన ప్రజలకు చల్లని మజ్జిగ, షర్బత్ పంపిణీ చేసి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమం ఎస్ఆర్కే తెలుగు అభిమానుల సంఘం అధ్యక్షుడు ఫైరోజ్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ హిందీ సినిమా నటుడు షారుఖ్ ఖాన్ అభిమానులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రత్యేకంగా నిలిచింది. అభిమాన సంఘం సభ్యులు గతంలో కూడా అన్నదానం, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ సామాజిక సేవలో ముందుంటున్నారని తెలిపారు. ఈద్ పండుగ సందర్భంగా మత భేదాలు లేకుండా అందరికీ సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## మహమ్మద్ ప్రవక్త భోదన లే మార్గదర్శనం

**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**





**కర్నూలు నంది పత్రిక.** శనివారం ఉదయం కర్నూలు బస్టాండ్ దగ్గర ఉన్న ఈద్గా లో జాయింట్ కలెక్టర్ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో సామూహిక ప్రార్థనలలో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అనుసరించిన క్రమశిక్షణ , సోదర భావం మరియు పేదలకు సహాయం చేయడం వంటి కార్యక్రమాలు మునుముందు కూడా సాగించాలని , మహమ్మద్ ప్రవక్త బోధనలే మార్గదర్శనమని ముస్లిం సోదరులకు జాయింట్ కలెక్టర్ నూరూల్ ఖమర్ సూచిస్తూ , ఆ లింగణం చేసుకుంటూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు .

## భక్తిశ్రద్ధలతో రంజాన్





**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 21:** బండి ఆత్మకూరు మండలంలో ముస్లిం మైనార్టీ సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకున్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా మైనార్టీ సోదరులందరూ ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోదర భావానికి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా ఉన్న రంజాన్ పండగను బండి ఆత్మకూరు గ్రామం తో పాటు పార్నపల్లి, సంత జుటూరు, కాకునూరు, ఎర్రగుంట్ల, కడమల కాలువ, పరమటూరు,లింగాపురం, తదితర గ్రామాలలో రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు

**జి సి పాలెం లో కంచె ఏర్పాటుకు పదివేల విరాళం**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో ఈద్గా ప్రాంతంలో కంచె ఏర్పాటు గాను తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి, గ్రామ ఉపసర్పంచ్ కంచర్ల లింగారెడ్డి పదివేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కంచె ఏర్పాటుకు పదివేల రూపాయల విరాళం అంద చేసిన లింగారెడ్డికి ముస్లిం మైనార్టీ సోదరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పటిష్ట భద్రత ...

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**

**మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక నిఘా.**

**ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.**



**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా దర్గా, మసీదులు, ఈద్గాల వద్ద పోలీసు అధికారులు డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు పోలీసు సిబ్బందితో కలిసి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. అలాగే ముఖ్య ప్రాంతాల్లో నిఘా పెంచారు .బాంబు స్క్వాడ్ బృందాలు, పోలీసు జాగిలాలతో కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పండుగ వేళ ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు .ప్రజల రాక, పోకలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.



# బయల్పడిన సంగమేశ్వరాలయం





**-ప్రాచీన సంగమేశ్వరంకు పోటెత్తిన భక్తులు**

**-బురదలోనే ఆలయాన్ని చూసేందుకు వెళ్తున్న వైనం**

**-కృష్ణానదిజలాలకు పూజలు చేసుకున్న భక్తులు.**

**కొత్తపల్లి - నంది పత్రిక:** శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం 885 అడుగుల నుంచి క్రమేపీ రోజురోజుకు తగ్గుముఖం పడుతుండడంతో 833 అడుగులకు చేరుకుంది. దీంతో మండలంలోని సప్తనదీ సంగమ ప్రాంతంలో కృష్ణానదీ జలాలు తగ్గుతున్నాయి. శనివారం సప్తనదుల సంగమ తీరంలో వెలసిన ప్రాచీన సంగమేశ్వరాలయం పూర్తి స్థాయిలో బయటపడింది. బయటపడిన ఆలయంలో చుట్టూ ఒండ్రు బురద పేరుకుపోయింది. గర్భగుడిలో, ఆలయ ముఖమండపంలో బురద నీటితో నిండి ఉంది. అయిన సరే వివిధ ప్రాంతాలనుంచి భక్తులు ప్రాచీన సంగమేశ్వరాలయాన్ని సందర్శించేందుకు పోటేత్తుతున్నారు. బురదలోనే ఒకరివెంట ఒకరు నడుస్తూ ప్రాచీన ఆలయానికి వెళ్లి ఆలయంలోకి వెళ్లి మొక్కుకొని వస్తున్నారు. చుట్టూనీరు మధ్యలో సంగమేశ్వరాలయం ఎంతో సుందరంగా, ఆధ్యాత్మికంగా భక్తులకు, సందర్శకులకు కనువిందు చేస్తుంది. సెలవుదినాలు ఉండడంతో రెండు తెలుగురాష్ట్రాలనుంచి భక్తుల తాకిడి ఎక్కువైంది. వచ్చిన భక్తులు కృష్ణాజలాలకు పూజలు చేస్తూ భక్తిపారవశ్యంతో పులకించి పోతున్నారు.

అదేవిధంగా ఎగువ పుష్కరఘాట్ వద్ద ఉన్న ఉమామహేశ్వరాలయంలోని శివలింగానికి, లలితాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. కాగా భక్తులు ఎవ్వరు కూడా ప్రాచీన సంగమేశ్వరాలయాన్ని సందర్శించేందుకు ఎవ్వరు రాకూడదని. ఆలయం వద్ద ఇబురద, గవ్వలు ఎక్కువగా ఉన్నాయని ఏదైనా ప్రమాదం సంబవించే ఆస్కారం ఉందని ఆలయాన్ని శుభ్రం చేసిన తర్వాతా రావాలని ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు. ।

# నంద్యాల సీనియర్ అడ్వకేట్ "బొల్లెద్దుల రవికుమార్‌కు" కీలక బాధ్యత..!!

## వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియామకం..!!



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 21 ( నంది పత్రిక )** ..నంద్యాల జిల్లా రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.జిల్లాలో బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన నేత,సీనియర్ అడ్వకేట్,మాజీ గవర్నమెంట్ ప్లీడర్ అయిన బొల్లెద్దుల రవి కుమార్ ను రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించారు.ఈ మేరకు పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది..!! ..ఈ నియామకం పట్ల ఆనందం వ్యక్తం చేసిన రవికుమార్,పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి,ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు..!! ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తనపై విశ్వాసం ఉంచిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి,మా గురువు,పెద్దాయన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డికి,నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డికి,అలాగే వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు..!!

..పార్టీ వర్గాలు తెలిపిన ప్రకారం,న్యాయవాదిగా మరియు ప్రజా సమస్యలపై సుదీర్ఘ అనుభవం కలిగిన రవికుమార్ నియామకం ద్వారా నంద్యాల జిల్లా సహా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ప్రచార కార్యక్రమాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..!! ..ఇకపై పార్టీ విధానాలు,సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం,గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్లడం తన ముఖ్య బాధ్యతలుగా భావిస్తున్నట్లు రవికుమార్ పేర్కొన్నారు..!! ..అదేవిధంగా రంజాన్ పండుగ వేళ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు..!!

## శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి భారీ విరాళం



**రుద్రవరం ప్రతినిధి మార్చి 21 (నంది పత్రిక):** రుద్రవరం మండలం కొండమాయపల్లె పంచాయతీ వెలగలపల్లె గ్రామ పొలిమేరలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి దాతలు రూ. 4,00,116 విరాళాన్ని ప్రకటించారు. శనివారం కర్నూలుకు చెందిన సింగతల మోహన్ రెడ్డి, శారదమ్మ దంపతులు దేవస్థానంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపంలోని ఒక గది నిర్మాణానికి గాను ఈ మొత్తాన్ని వాగ్దానం చేశారు. ఇందులో భాగంగా మొదటి విడతగా రూ. 1,00,000 (అక్షరాలా ఒక లక్ష రూపాయలు) నగదును అడ్వాన్స్‌గా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ సింగతల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కోశాధికారి కానాల ఈడిగ నరసింహులు తదితరులు పాల్గొని, దాతల ఉదారతను అభినందించారు.

## జాతీయ స్థాయి పరుగు పందెం పోటీలలో సత్తా చాటిన యాతం నాగబాబు

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 21 నంది పత్రిక** హర్యానా రాష్ట్రం, చండీఘర్ నగరంలోని సెక్టార్-7 స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మార్చి 20 నుండి 22 వరకు నిర్వహించిన 5వ ఖేల్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్‌షిప్2026 పోటీలలో పశ్చిమ గోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు చెందిన జిల్లా ఉప మలేరియా అధికారి యాతం నాగబాబు విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఈ జాతీయ స్థాయి పోటీలలో దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల నుండి సుమారు 1,400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో యాతం నాగబాబు క్రింది విభాగాలలో ప్రతిభ ప్రదర్శించి పతకాలు సాధించారు:

800 మీటర్ల పరుగు పందెం 1వ స్థానం (బంగారు పతకం)

400 మీటర్ల పరుగు పందెం 1వ స్థానం (బంగారు పతకం)

1500 మీటర్ల పరుగు పందెం 3వ స్థానం (కాంస్య పతకం) ఈ విధంగా మొత్తం మూడు విభాగాలలో పాల్గొని 2 బంగారు పతకాలు మరియు 1 కాంస్య పతకాన్ని సాధించి రాష్ట్రానికి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకువచ్చారు. యాతం నాగబాబు ఈ విశిష్ట సాధన పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సహోద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.







## రంజాన్ పండుగ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య .



**నందికొట్కూరు మార్చి 21 ( నంది పత్రిక)** రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని మల్యాల గ్రామంలో శనివారం టిడిపి మైనారిటీ నాయకులు పఠాన్ దుబ్బన్న ఆహ్వానము మేరకు రంజాన్ పండుగ విందుకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు గ్రామ టిడిపి నాయకులు పఠాన్ దుబ్బన్న, నక్కల వెంకటేశ్వర్లు, నక్కల శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి నాగరాజు లు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జయ సూర్య విందులో పాల్గొని గ్రామ ముస్లిం ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు ఎల్ల గౌడ్, తొంగాలా రామకృష్ణ నాయుడు, ఎల్ఐసి భాష చిన్న నరసింహ, తలారి మద్దయ్య, సురేష్, చంద్రయ్య, హుస్సేన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు ప్రముఖుల శుభాకాంక్షలు

**బనగానపల్లె మార్చి 21నందిపత్రిక** పవిత్ర రంజాన్ పండుగ సందర్బంగా బనగానపల్లె నియెజకవర్గం లోని ముస్లిం సోదరులకు రాజకియ నాయకులు, పురప్రముఖులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ యువజన విభాగం నాయకులు కాటసాని ఓబుళరెడ్డి, బీసి రాజారెడ్డి,బీసి ఇందిరారెడ్డి, అవుకు వైసీపీ నాయకులు చల్లా విగ్నేశ్ రెడ్డి, జడ్పీటిసి చల్లా శ్రీలక్ష్మి మరియు పలువురు పుర ప్రముఖులు ముస్లిం సోదరులకు శు భాకాంక్షలు తెలిపారు.

## తండ్రి గౌరవం కోసం ఒకరు.. ఆస్తుల కోసం మరొకరు!...

వైఎస్ కుటుంబంలో ముదిరిన ఆస్తుల తగాదాపై టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కన్నతల్లి విజయమ్మే స్వయంగా అఫిడవిట్ విడుదల చేసి ఆవేదన వ్యక్తం చేయడం చూస్తుంటే, జగన్ తన స్వార్థం కోసం కుటుంబాన్ని ఎంతలా రోడ్డుపైకి ఈడ్చారో అర్థమవుతుందని ఆయన మండిపడ్డారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ వేల కోట్లు గడించారని, కానీ ఇప్పుడు అవే ఆస్తుల విషయంలో తల్లికి, చెల్లి షర్మిలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన చల్లా శ్రీలక్ష్మి



**బనగానపల్లె మార్చి 21నందిపత్రిక** పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు అవుకు మండలం జడ్పీటిసి చల్లా శ్రీలక్ష్మి హృదయపూర్వక రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు, ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన ఈ రంజాన్ నెలలో కఠిన ఉపవాసదీక్షలు, ప్రార్ధనలు, మనసును పవిత్రం చేసుకోవడానికి, మంచి మార్గంలో నడవడానికి, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించి, మానవాళికి ఉన్నతమైన విలువలను నేర్పించే పవిత్ర కాలం అని ఆమె పేర్కొన్నట్లు ఆమె కార్యాలయం వర్గం ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం రోజు ముందుగా అవుకులోని చల్లా శ్రీలక్ష్మి కార్యాలయం చేరుకున్న, ముస్లిం మత గురువులు, మత పెద్దలు, ముస్లిం సోదర సోదరీమణులు, చల్లా శ్రీలక్ష్మి ని మర్యాద పూర్వకంగా కలిసి రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రాజ్యాభిషేక రెడ్డి, చల్లా జూ"ని రామకృష్ణారెడ్డి, ముస్లిం సోదరులు అభిమానులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్దలతో పవిత్ర రంజాన్ వేడుక

### ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లిం సోదరులు - ఈద్గాలో ప్రార్ధనలు



**బనగానపల్లె మార్చి 21నందిపత్రిక** ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ పండుగను వారు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. శనివారం పట్టణంలోని అవుకు రోడ్డు ఎస్ ఆర్ బి స్ కాలనీలో ఉన్న ఈద్గాలో చేరి ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకోని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి, ఖురాన్ పఠనం, ప్రార్ధనలతో పవిత్ర రంజాన్ నెలను విజయవంతంగా ముగించుకోవడం ఎంతో ఆనందదాయకం అని వారు భావించారు.ప్రవక్త మహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, జకాత్ ద్వారా అవసరంలో ఉన్న సాటి మనిషిని ఆదుకోవడం ముస్లిం సమాజంలోని మానవత్వానికి గొప్ప నిదర్శనం. అల్లాహ్ కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని కోరుకుంటూ మౌలానా షహిదుల్లా సాబ్ ఆధ్వర్యంలో 10 గంటల కు అల్లాహ్ అక్బర్ అల్లాహు అక్బర్ అంటూ సామూహికంగా కాలినడకన ఈద్గాకు వెళ్లారు ఈద్గాలో దాదాపు2200 మంది ముస్లిం సోదరులు సామూహికంగా 10 గంటల పది నిమిషాలకు నమాజ్ చేయడం మైనది.సామూహికంగా ప్రపంచ శాంతి కోసం, సర్వ మానవాళి శ్రేయస్సు కోసం, సమాజ హితం కోసం, దేశం కోసం అల్లాతో దువా చేశారు. ఈ సందర్భంగా షాహిదుల్ల సాబ్ పండగ సందేశాన్నిస్తూ సర్వజనులు సంస్కారవంతమైన మార్గంలో ఆధ్యాత్మిక మార్గంలో సేవా మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు, తరావి నమాజ్, దానధర్మాలు, ఖురాన్ చదవడం మొదలగు చేసుకున్నటువంటి పుణ్యాలకు ప్రతిఫలం అల్లా ఇచ్చే రోజు రంజాన్ పండగ దినం అన్నారు.అయితే బంధుత్వాలను తెగదింపులు చేసుకున్న అమ్మ నాన్నను దూరం చేసుకున్న వాళ్లు కుళ్ళు కుతంత్రాలు పెట్టుకున్న వాళ్ల ప్రార్ధనలను అల్లా అంగీకరించడు కాబట్టి ఈ దినం నమాజ్ కంటే ముందు అందరి బంధువులతో స్నేహితులతోఇరుగుపొరుగుతో కలిసిమెలిసి క్షమాపణ చేసుకొని తల్లిదండ్రులకు సంతోషాన్ని కలిగించడమే ఈ రంజాన్ పండుగ యొక్క స్ఫూర్తి అన్నారు దువా తర్వాత సోదరులంతా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు చివరిలో బనగానపల్లె పట్టణంల సీఐ ప్రవీణ్ కుమార్ సీఐ మంజునాథరెడ్డి ఎస్సై దుగ్గి రెడ్డి ఈద్గాకు వచ్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## ఝార్ఖండ్‌లో రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబు కలకలం

ఝార్ఖండ్ రాష్ట్రంలోని తూర్పు సింగ్‌భమ్ జిల్లాలో తీవ్ర కలకలం రేగింది. సువర్ణరేఖ నదీ తీరంలో ఇసుక తవ్వకాల సమయంలో రెండో ప్రపంచ యుద్ధం నాటి భారీ బాంబు ఒకటి బయటపడింది. దీంతో స్థానికుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొనగా, దానిని నిర్వీర్యం చేసేందుకు పోలీసులు సైన్యం సహాయాన్ని కోరారు. వివరాల్లోకి వెళితే, బహారాగోడా పోలీస్ స్టేషన్ పరిధిలోని పానిపాడా-నాగుడ్‌సాయి ప్రాంతంలో ఇసుక తవ్వకాలు జరుపుతుండగా గ్యాస్ సిలిండర్ ఆకారంలో ఉన్న ఈ బాంబును గుర్తించారు.

# రంజాన్ ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకోవాలి.





**కర్నూలు నంది పత్రిక....**సంతోష్ నగర్‌లో రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎస్.వి. మోహన్ రెడ్డి కర్నూలు నగరంలోని సంతోష్ నగర్‌లో పవిత్ర రంజాన్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి. మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదరులకు ఆయన హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ మాసం ఆత్మపరిశీలన, నియమనిష్ఠ, సేవా భావం, త్యాగానికి ప్రతీక అని ఎస్.వి. మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం, మానవతా విలువలు మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంతోష్ నగర్ ప్రాంతంలో రంజాన్ ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ఎస్.వి. మోహన్ రెడ్డి అభివాదాలు తెలియజేసి, మత సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**రుద్రవరం ప్రతినిధి మార్చి 21 (నంది పత్రిక):** మండలంలోని పలు గ్రామాలలో శనివారం రంజాన్ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. క్రమశిక్షణ, దానగుణం మరియు సోదరభావానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను పురస్కరించుకుని రుద్రవరంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో చేరి పవిత్ర ప్రార్థనలు నిర్వహించారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు (రోజా) పాటించడం ద్వారా ఆత్మశుద్ధిని పొంది, తన సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు పంపిణీ చేయాలనే (జకాత్) గొప్ప మానవతా సందేశాన్ని ఈ పండుగ చాటిచెబుతుంది. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ప్రేమపూర్వకంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమాజంలో శాంతి, సహనం మరియు పేదల పట్ల కరుణ కలిగి ఉండాలనే రంజాన్ పండుగ ముఖ్య ఉద్దేశాన్ని ప్రతిబింబిస్తూ మండల వ్యాప్తంగా వేడుకలు వైభవంగా ముగిశాయి.



# నెట్టేకల్లులో ఘనంగా ముగిసిన ఉగాది కబడ్డీ పోటీలు





## హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ విజేతగా ఆదోని రామలింగేశ్వర టీమ్

**ఆదోని నంది పత్రిక న్యూస్** కర్నూలు జిల్లా ఆదోని మండలం నెట్టేకల్లు గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకుని నెట్టేకల్లు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓపెన్ కబడ్డీ పోటీలు' అత్యంత వైభవంగా ముగిశాయి. గత రెండు రోజులుగా (మార్చి 19, 20 తేదీల్లో) జరిగిన ఈ క్రీడా సంబరాల్లో వివిధ ప్రాంతాల నుండి జట్లు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాయి. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ఆటగాళ్ల మెరుపు దాడులు, పట్టులతో క్రీడా ప్రాంగణం మార్మోగిపోయింది. గ్రామంలోని చిన్న, పెద్ద అందరూ కలిసి ఈ పోటీలను ఎంతో ఉత్సాహంగా వీక్షించారు. ఎటువంటి వివాదాలు లేకుండా, క్రీడా స్ఫూర్తితో పోటీలు ప్రశాంతంగా సాగడం విశేషం. పోటీలలో గెలుపొందిన జట్లకు ప్రముఖులు బహుమతులను అందజేశారు

**ప్రథమ బహుమతి:** ఆదోని రామలింగేశ్వర టీమ్ (బహుమతి ప్రదాత: శ్రీ మారుతి నాయుడు , టి.డి.పి యువనాయకులు

**ద్వితీయ బహుమతి:**టీమ్ (బహుమతి ప్రదాత: శ్రీ నాగరాజు , టి.డి.పి ఇన్చార్జ్, నెట్టేకల్లు).లి

**తృతీయ బహుమతి:** చినతుంబలం టీమ్ (బహుమతి ప్రదాత: శ్రీ వీరారెడ్డి , టి.డి.పి నాయకులు

**నాల్గవ బహుమతి:** పప్లి టీమ్ (బహుమతి ప్రదాత: శ్రీ రవీందర్ సింగ్ , టి.డి.పి నాయకులు). ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మరియు నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో అవసరమని, గ్రామ ప్రజల సహకారంతో ఈ టోర్నమెంట్ ఘనంగా విజయవంతమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేకరి దేవేంద్ర, విద్యా కమిటీ ఛైర్మన్ జీవరత్నం, నిర్వాహకులు వీరేష్, యువరాజు, ఏసురాజు, గణేష్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే గంగుల బీజేంద్రా రెడ్డి గారి నివాసంలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు జరుపుకున్న ధోర్నిపాటి ఇజాజ్ & యూత్.



**శిరివెళ్ల :-(నంది పత్రిక)** నెల రోజుల పాటు పవిత్ర హృదయంతో నియమ నిష్ఠలతో పాటించిన ఉపవాస దీక్షలు విరమించిన యువత పెద్ద ఎత్తున అళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి గారి నివాసం వద్దకు దొర్నిపాటి ఇజాజ్ ఆధ్వర్యంలో వెళ్లి ఈద్-ఉల్-ఫితర్ వేడుకలలో భాగంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి ఐక్యతకు శాంతి సౌఖ్యానికి మరియు సోదరభావానికి ప్రతీక అని అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా, ఐకమత్యంతో సుఖసంతోషాలతో, శాంతి సౌక్యంతో వర్ధిల్లాలని అల్లాహ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గంగుల నాని నివాసానికి చేరుకున్న డి ఇజాజ్ ఆధ్వర్యంలో ముస్లిం యువతను ఆలింగనం చేసుకొని, పరస్పరం "ఈద్ ముబారక్" తెలుపుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బసాపురం అల్తామస్, షబ్బీర్, దొర్నిపాటి జియావు, సమీర్ యునైస్ తదితర యువకులు మరియు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్యాపిలి మండలంలో మిన్నంటిన 'ఈద్' సంబరాలు






**నందిపత్రిక -ప్యాపిలి** ప్యాపిలి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను శనివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ముగించుకుని, శనివారం ఉదయం ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వేదికగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

**తక్బీర్ పఠనంతో మార్మోగిన వీధులు** పట్టణంలోని స్థానిక మహబూబ్ సుభాని కట్ట నుండి ముస్లిం సోదరులు భారీ ఎత్తున సామూహికంగా తక్బీర్ పఠిస్తూ ఊరేగింపుగా ఈద్గాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో నిండిపోయాయి.

**మానవత్వమే రంజాన్ సందేశం** ఈద్గాలో ప్రభుత్వ ఖాజీ మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. అనంతరం ఆయన ఈద్ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు.ఉపవాస పరమార్థం: "నెల రోజుల పాటు చేసే ఉపవాసాల ద్వారా పేదల ఆకలి దప్పుల బాధను స్వయంగా తెలుసుకోవడమే రంజాన్ ప్రధాన ఉద్దేశ్యం" అని ఆయన పేర్కొన్నారు.దానగుణం: సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానధర్మాలు జకాత్, ఫిత్రా చేయడం ద్వారానే పండుగ సంపూర్ణమవుతుందని హితవు పలికారు.

**వెల్లివిరిసిన సోదరభావం** ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ 'ఈద్ ముబారక్' తెలుపుకున్నారు. చిన్నపెద్ద తేడా లేకుండా అందరూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటారు.

**గ్రామగ్రామాన వేడుకలు** ప్యాపిలి పట్టణంతో పాటు మండల పరిధిలోని:

రాచర్ల, జలదుర్గం

చిన్న పొదిళ్ల, పోతుదొడ్డి

కొమ్మెమర్రి, ఏనుగుమర్రి, మెట్టుపల్లి

మొదలగు గ్రామాల్లో కూడా రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఆయా గ్రామాల్లోని మసీదులు, ఈద్గాలు ముస్లింలతో కిటకిటలాడాయి. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగ ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

# వేణుగోపాల స్వామి ఆలయ పునరుద్ధరణకు భారీ విరాళం



**నందిపత్రిక -డోన్,** ప్యాపిలి మండలం బురుగుల గ్రామంలో పురాతన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ పునరుద్ధరణ పనులకు డోన్ ఎం ఎల్ ఏ కోట్ల జయ ప్రకాష్ రెడ్డి తమ వంతు సాయంగా విరాళాలను అందజేశారు. శనివారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి ఆలయ నిర్మాణ పనుల నిమిత్తం లక్ష రూపాయలు,లక్ష్మి నారాయణ లక్ష విరాళంగా ప్రకటించి, ఆ మొత్తాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాచీన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు గ్రామాల్లోని దేవాలయాలను అభివృద్ధి చేయడం వల్ల గ్రామ శాంతి, సౌభాగ్యం చేకూరుతాయని ఆయన పేర్కొన్నారు. బురుగుల గ్రామస్తులు మరియు భక్తులు ఈ పునరుద్ధరణ మహత్కార్యంలో భాగస్వాములు కావాలని కోరారు. తమ పిలుపు మేరకు స్పందించి తక్షణమే విరాళం అందజేసిన ఎమ్మెల్యే, లక్ష్మీనారాయణ యాదవ్ బురుగుల గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల లో ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్య ....

## ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వర రావు

**రుద్రవరం ప్రతినిధి మార్చి 21 (నంది పత్రిక):** రుద్రవరంప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన, కార్పొరేట్ స్థాయి విద్యను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.202627 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయబడింది. అర్హత గల మరియు ఆసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా బోధన, ఆధునిక సౌకర్యాలు, డిజిటల్ క్లాసులు, ల్యాబ్ సదుపాయాలు మరియు పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు.



ప్రవేశాలకు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా ఏప్రిల్ 30 వరకు సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ, అర్హత ప్రమాణాలు మరియు ఇతర వివరాల కోసం సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా సూచించారు.

అందువల్ల, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తువ్వపల్లి లో ఉన్న ఆదర్శ పాఠశాల త్వరగా అప్లై చేసుకుని ప్రవేశ పరీక్ష రాసి అడ్మిషన్ పొందాలి అని అన్నారు.ఇంటర్ కూడా మొదటి సంవత్సరం నికి ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభం అయింది అని అన్నారు.

# నిధుల దుర్వినియోగం.. అమెరికాలో దోషిగా తేలిన భారత సంతతి జడ్జి జార్జ్

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో జరిగిన ఒక హైప్రొఫైల్ ప్రచార నిధుల కేసులో, భారత సంతతికి చెందిన ఒక కౌంటీ న్యాయమూర్తి దోషిగా తేలారు. ఈ కేసులో నిధుల దుర్వినియోగం ఆరోపణలతో ఆయనపై నమోదైన అభియోగాలు నిర్ధారణ అయ్యాయి. ఈ మేరకు జ్యూరీ ఆయనను దోషిగా తేల్చుతూ తీర్పును వెలువరించింది. శిక్షను జూన్ 16న ఖరారు చేయనుంది. అయితే టెక్సాస్ చట్టం ప్రకారం శిక్ష ఖరారయ్యే వరకు ఆయన పదవిలో కొనసాగే అవకాశం ఉంటుంది.

# ధర్మాచరణముద్వారా పాపము నశిస్తుంది





## డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే

**కర్నూలు ప్రతినిధి. మార్చి 21 . (నంది పత్రిక ):**మానవజాతి మనుగడకు ధర్మాచరణమే ఆధారమని, ధర్మాన్ని ఆచరిస్తే సమస్త పాపముల నుండి విముక్తుడవుతాడని, ఇహమునందు, పరమునందు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతాడని, అటువంటి ధర్మాచరణ ప్రతి మానవుడి కర్తవ్యం కావాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి పిలుపునిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో క్రిష్ణగిరి మండలం, మన్నెగుంట గ్రామంలోని శ్రీ సుంకుల పరమేశ్వరి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా నిర్వహించిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. స్వాత్మానందస్వామి మరియు తెలుగు పండితులు డాక్టర్ ఎం.మధుసూదనాచార్యులు చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను పరవశింపచేశాయి. తిరుమల తిరుపతి దేవస్థానములనుండి ఏర్పాటు చేసిన ఈ ధార్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజలలో ఎంతో భక్తి భావనను కలిగించాయని భారతీయ జనతా పార్టీ క్రిష్ణగిరి మండల అధ్యక్షులు సి. రామలింగం కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధర్మప్రచారకులు బోయ వేంకటేశ్వర్లు, చిందుకూరి నడిపి వెంకటేశ్వర్లు, సి. రాముడు, కూరాకుల రాముడు, చిన్న హనుమంతు, పూల వెంకటేశ్వర్లు, పెద్దకురువ బజారి, కె. వెంకటేశ్వర్లు, పూజారి చిందుకూరి వెంకట రాముడు, బోయ చంద్రన్న, లక్ష్మీదేవి, వి.రాముడు, కె. సుంకన్న,కె. లచ్చప్ప, కె. నాగరాజు, మరియు భజన మండలి సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జూపాడుబంగ్లాలో కన్నుల పండగ రంజాన్ వేడుకలు

## భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు



**జూపాడుబంగ్లా మార్చి 21 (నంది పత్రిక)** మండలవ్యాప్తంగా రంజాన్ పండగను ముస్లీం సోదరులు శనివారం నాడు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు ఏర్పాటు చేసుకున్న స్థలములో రంజాన్ సందర్భంగా నమాజు చదువుకున్నారు. ముస్లీం సోదరులు చిన్న పెద్దా అనే తేడా లేకుండా నూతన దుస్తులు ధరించి ఈద్గాలు, మసీదుల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లీం మత పెద్దలు మౌలానా రంజాన్ విశిష్టత, అల్లా అనుగ్రహంపై ప్రత్యేక సందేశమిచ్చి, ముస్లీంలచే రంజాన్ ప్రార్థనలు చేయించారు. రంజాన్ పర్వదినం ముస్లీంలందరికీ అత్యంత ప్రీతికరమైందని, ముఖ్యమైనదని వారు పేర్కొన్నారు. పర మత సహనం పాటించి అందరితో సోదరభావంగా మెలగాలని సూచించారు. ఆత్మ సంతృప్తితో అల్లాను ప్రార్థిస్తే కష్టాలన్నీ తొలగి శుభం చేకూరుతుందని తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మహానంది పుణ్యక్షేత్రంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



**మహానంది మార్చి 21 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. శనివారం రాత్రి మహానంది క్షేత్రంలోని కళావేదిక వద్ద నెల్లూరుకు చెందిన శ్రీ సాయి లలిత నృత్య నికేతన్ శిరీష బృందం,బాల త్రిపుర సుందరి నృత్య నికేతన్ కామాక్షికి చెందిన చిన్నారులు భరతనాట్యం,కూచిపూడి నృత్యాలు ప్రదర్శించారు.చిన్నారులను దేవస్థానం అధికారులు అభినందించారు.

# నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి కందుల దుర్గేశ్

ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలంగా నిలిచిపోయిన ప్రతిష్ఠాత్మక నంది అవార్డులను త్వరలోనే పునఃప్రారంభిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటకం, సాంస్కృతిక శాఖల మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు. చలనచిత్ర, టీవీ, నాటక రంగాలకు చెందిన కళాకారులకు గౌరవం, గుర్తింపు అందించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# నేదునూరి మాటకవితా అక్షర చైతన్యం మార్పుకు దిక్సూచి



**నంది పత్రిక:**
**(మార్చి 21** ప్రపంచ కవితా
దినోత్సవం సందర్భంగా)
కవిత అక్షరమై
అన్యాయంపై
గర్జిస్తుంది
కవిత మనిషి మౌనాన్ని
ఛేధించి
గుండెలో రగిలే బాధను
మోగించే సమర శంఖం
కవిత్వం పదాల పొందిక కాదు
సమాజ గాయాలకు
పూసే లేపనం
అణిచివేతకు ఎదురు తిరిగే
ఆయుధం
అణగారిన వర్గాల గొంతుకై
నిలుస్తుంది
కవితసమాజ గాయాలకు
మందు నూతన ఆలోచనలకు
సృజనకు విత్తనాలు
నాటుతుంది ఆలోచనల
విప్లవానికి ఆయువుపట్టు
స్త్రీ పురుష వివక్షను
నిరసిస్తూ
లింగ సమానత్వాన్ని
శాసిస్తుంది
మూఢాచారాలను
ఎండకడుతూ
సమాజంలో వివేకాన్ని
జాగృతం చేస్తుంది
స్వార్థ రాజకీయాలను
అధికార అహంకారాన్ని
ప్రశ్నించే గొంతుక కవిత
సుస్థిరపాలనకు దిక్సూచి
ప్రజాస్వామ్య స్ఫూర్తిని
రగిలిస్తుంది
కవిత లోకం పోకడను మార్చే
శక్తి సమాజ విప్లవ ప్రదాత
మనిషిని మనిషిగా చూడమని
ప్రభోదించే మానవీయ
విలువల పరివ్యాప్తిలో
కవిత బలమైన శక్తి
కుల మతాల అడ్డుగోడలు
అక్షరంతో కూలుస్తుంది
జాతి ఐక్యతకు ప్రగతికి
ప్రజాస్వామ్య రక్షణకు
రాజకీయ సుస్థిరతకు
ఆర్థిక పరిపుష్టికి కవిత
బలమైన వారధి
కవితా ఒక భావన కాదు
మనోవికాసానికి విజ్ఞాన
వెలుగుల్లో అజ్ఞాన చీకటిని
పారదోలే చైతన్య దివిటీ
సమాజ ఉజ్వల భవిష్యత్తు
సుస్థిర ప్రగతికి పురోగతికి
దిక్సూచి

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ
ఎకనామిక్ ఫోరం
రచయిత,కాలమిస్ట్
కరీంనగర్

# స్పెషల్ ఎంక్వయిరీ చేసి నిజం తేల్చమని జిల్లా పోలీస్ అధికారికి ఆదేశించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...

**ఏలూరు: బ్యూరో చీఫ్ మార్చి 21: నంది పత్రిక** చాట్రాయి మండలం చాట్రాయి గ్రామంలో ఇటీవల మరణించిన అంబటి దీపు అనుదీప్ వర్షిత్ మరణం పై అనేక అనుమానాలు రేకెత్తడంతో వారి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి భరోసా ఇచ్చిన పార్థసారథి. దీపు రెండు రోజుల క్రితం అనుమానస్పద మరణంతో ఇటు పోలీసు శాఖ మరియు కొంతమంది వ్యక్తులు నాయకులతో అనుమానం తలెత్తుతున్న అంబటి దీపు కుటుంబ సభ్యులను పేరు పేరునా పరామర్శించి మీకు నచ్చిన అధికారి మీరు మెచ్చిన అధికారి ఎవరైనా ఉంటే మీకు నచ్చిన విధంగా ఎంక్వయిరీ వేస్తానని హామీ ఇచ్చిన మంత్రి. తల్లిదండ్రుల ఆవేదన అర్థం చేసుకున్న మంత్రి ఏలూరు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వారితో మాట్లాడి స్పెషల్ ఎంక్వయిరీ వేయమని ఆదేశించారు. నూజివీడు నియోజవర్గ పోలీస్ వారు కాకుండా ఇతర ప్రాంత పోలీసు అధికారులను ఎంక్వయిరీ వేసి సమగ్ర నివేదిక సమర్పించాలని నిజం నిగ్గు తేల్చాలని, తల్లిదండ్రుల యొక్క అనుమానాన్ని తీర్చాలని సిసి ఫుటేజ్ మరియు చెరువుగట్టు పరిసర ప్రాంతాలు గ్రామంలో ప్రధాన రహదారులు ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్ మొత్తం పరిశీలించి నిజం తేల్చాలని జిల్లా పోలీస్ అధికారికి ఆదేశించిన మంత్రి తల్లిదండ్రులతో మాట్లాడుతూ బంధుప్రీతి కులప్రీతి ప్రాంతీయ ప్రీతి రాజకీయ ప్రీతికి తావు లేకుండా అన్నిటికీ అతీతంగా న్యాయం జరిగేటట్లు మీకు అన్ని విధాల న్యాయం చేస్తానని ధర్మాన్ని గెలిపిస్తానని, ఈ విషయంలో మీకు అన్యాయం జరిగినట్లు తేల్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని మంత్రిమాట ఇచ్చారు. మంత్రి వెంట పోలీస్ అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల కల సాకారం:

## మంత్రి నారా లోకేష్ అంకితభావానికి నిదర్శనం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మరి/శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్ కుమ్మరి



**నంది పత్రిక –డోన్** యువగళం పాదయాత్రలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన ప్రతి మాటను మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్ కుమ్మరి హర్షం వ్యక్తం చేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం 10,060 పోస్టులతో కూడిన భారీ '2026 జాబ్ క్యాలెండర్' విడుదల చేయడంపై ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ కుమ్మరి విలేకరులతో మాట్లాడుతూ పాదయాత్రలో యువత పడుతున్న ఇబ్బందులను కళ్ళారా చూసిన లోకేష్ అధికారంలోకి రాగానే ఉద్యోగాల భర్తీకి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. నేడు జాబ్ క్యాలెండర్ విడుదల ద్వారా ఆ హామీని నెరవేర్చి నిరుద్యోగుల ఇళ్లలో అసలైన ఉగాది పండుగ వెలుగులు నింపారని, ఎలాంటి అవినీతికి తావులేకుండా, అత్యంత పారదర్శకమైన పద్ధతిలో నియామకాలు చేపడుతూ యువత భవిష్యత్తుపై భరోసా కల్పిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి లోకేష్ రాష్ట్రాన్నిపెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తున్నారని, అనేక కంపెనీలను ఆహ్వానిస్తూ యువతకు బంగారు బాటలు వేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్ప అవకాశాన్ని యువత అందిపుచ్చుకోవాలి. ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివించిన మీ తల్లిదండ్రుల కలలను సాకారం చేసుకోవాలి" అని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి నిరుద్యోగ యువత తరపున సుధాకర్ కుమ్మరి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో వీకెండ్ సందడి





**మహానంది మార్చి 21 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది. వీకెండ్ ,వరుస సెలవు దినాలు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు మహానందికి తరలివచ్చారు. స్థానిక కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించి,శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకార్చన పూజలు నిర్వహించారు. మహానంది ఆలయంతో పాటు గరుడ నంది, వినాయక నందిలో భక్తులు పూజలు చేపట్టారు.



# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...

## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు నంది పత్రిక.....** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# శ్రీశైలం దేవస్థానంలో హుండీల లెక్కింపు





**శ్రీశైలం మార్చి 21(నంది పత్రిక)** జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 7,19,58,064- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 30 రోజులలో (19.02.2026 నుండి 20.03.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 122 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారు, 6 కేజీల 550 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 624 - యుఎస్ఏ డాలర్లు, 210 యు.ఎ.ఇ దిర్హమ్స్, 6 - సౌదీరియాల్స్, 10 సింగపూర్ డాలర్లు , 20 ఇంగ్లాండు పౌండ్స్ , 14 మలేషియా రింగిట్స్ , 25 ఆస్ట్రేలియా డాలర్లు, 70 - యూరోలు, 1 కువైట్ దినార్, 60 కెనడా డాలర్లు, 20 న్యూజిలాండ్ డాలర్లు మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.

ఈ హుండీల లెక్కింపును కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పర్యవేక్షించారు. అదేవిధంగా ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి జి. లక్ష్మీశ్వరి, శ్రీమతి యు. సుబ్బలక్ష్మి, శ్రీమతి జిల్లెల శ్రీదేవి, పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు హుండీ లెక్కింపు పర్యవేక్షణలో పాల్గొన్నారు. హుండీల లెక్కింపులో సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.





# స్వర్ణగిరిలో ప్రారంభమైన శ్రీ రామాయణ పారాయణ క్రతు మహాయజ్ఞం



**శ్రీ స్వామి వారి మహా దివ్యాన్న ప్రసాదాన్ని స్వీకరించిన 5000 మంది భక్తులు**

**శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని చూసి ఆనంద పరవశులైన భక్తులు**



**రెండవ రోజు స్వామివారిని చంద్రప్రభ వాహనం మీద ఊరేగింపు**

**జల నారాయణ స్వామికి మంగళహారతులు**

**అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం**

**ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుదీరిన గోపృష్ట దర్శనం**

**సువర్ణ బిందెతో బంగారు బావి నుండి తీసుకువచ్చిన తీర్థంతో స్వామి వారికి అభిషేకం**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 21** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను శనివారం విశేషంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరిన గోపృష్ట దర్శనాన్ని చేయించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణ లతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాలతో సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారుస్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.స్వర్ణగిరిలో ప్రారంభమైన శ్రీ రామాయణ పారాయణ క్రతు మహాయజ్ఞం ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన స్వర్ణగిరిలో వసంత నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శ్రీ రామాయణ పారాయణ క్రతు మహాయజ్ఞం ప్రారంభమైంది ఇందులో భాగంగా యాగశాలలో పుణ్యాహవాచనం, కుంభస్థాపనం, అరణి మథనం వంటి వైదిక కార్యక్రమాలను జరిపి అగ్ని ప్రతిష్ట గావించారు. అనంతరం శ్రీమద్రామాయణ పారాయణము, హోమము నిర్వహించారు. శ్రీ రామ చంద్ర మూర్తిని సూర్య ప్రభ వాహనం మీద ఊరేగించారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో, వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా 5000 మంది భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీవారి చంద్రప్రభ వాహన సేవను అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా ఊరేగింపుగా నిర్వహించారు. ఈ దివ్య ఊరేగింపులో భక్తులు విశేషంగా పాల్గొని గోవింద నామస్మరణల తో ఆధ్యాత్మిక వాతావరణాన్ని అలంకరించారు.స్వర్ణగిరి దివ్య దేవస్థానంలో శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు. స్వర్ణగిరిలోని జల నారాయణస్వామివారికి మంగళ హారతులు సమర్పించారు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని చూసి ఆనంద పరవశులయిన వేలాదిమంది భక్తులు.

## కెనాల్ వద్ద రాత్రి డ్యూటీ చేస్తూ లస్కర్ ఉద్యోగి మృతి..

### మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతోపాటు 50లక్షలు ఇవ్వాలని విజ్ఞప్తి..

కెనాల్ వద్ద రాత్రి సమయంలో డ్యూటీ చేస్తూ లస్కర్ అనే ఉద్యోగి మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే చిగురుమామిడి ఎస్సై పృథ్విధర్ గౌడ్,మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం...చొప్పదండి మండలం చాకుంట గ్రామానికి చెందిన తడిగొప్పుల మల్లయ్య(55) అనే వ్యక్తి చిగురుమామిడి మండలం చిన్నములకనూర్,పీచుపల్లి గ్రామంలోని కెనాల్ కాల్వ మీద తాళ్ల అనిల్ తో కలిసి ఎప్పటిలాగే లాస్కర్ డ్యూటీ చేస్తున్నాడు.డ్యూటీలో భాగంగా ఇద్దరు కలిసి రాత్రి అక్కడే పడుకున్నారు.తెల్లవారుజామున అనిల్ లేచి చూసేసరికి మల్లయ్య కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతకగా గూడ తిరుపతి పొలంలోని మోటర్ నీళ్లు పోసే దగ్గర పడి మృతి చెంది ఉన్నాడని తెలిపారు.మృతుడు మల్లయ్య చిన్న కుమార్తె జంగపల్లి స్రవంతి తన తండ్రి గుండెపోటుతో గాని, ఇతర కారణాలతో గానిమృతి చెంది ఉంటాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృధ్విధర్ గౌడ్ తెలిపారు.పేద కుటుంబానికి చెందిన మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని,ఆయనకు 50లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వడమే కాకుండా,వారి కుటుంబానికి చెందిన ఒకరికి ఉద్యోగం కల్పించాలని కుటుంబ సభ్యులు బుత్వానికి విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా డ్యూటీ చేసే ప్రదేశంలో కనీసం ఉండడానికి రూము కూడా లేదని,రాత్రివేళలో చెట్ల కింద పడుకునే వారని కుటుంబ సభ్యులు రోధిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.




# పశుసంవర్ధక రంగానికి భారీ ఊరట

**- పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపు**

**- భవన అనుమతుల రుసుములో సడలింపు**

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి**



**అమరావతి,బ్యూరో చీఫ్ మార్చి 21: నంది పత్రిక** రాష్ట్రంలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ పశు పోషకులు, చిన్న రైతులకు పెద్ద ఎత్తున ఊరటనిచ్చే నిర్ణయం తీసుకున్నామని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన జీవో ప్రకారం రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు (ఖుూదీం), పట్టణ అభివృద్ధి సంస్థలు (ఖణూాం) పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశు సంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్ చార్జీలు, డెవలప్‌మెంట్ చార్జీల నుండి పూర్తిగా మినహాయింపు మంజూరు చేయబడిందని తెలిపారు. అదేవిధంగా ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశుపోషణ ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గి వారి జీవనోపాధి మెరుగుపడుతుందని, మరింత మందికి స్వయం ఉపాధి, సంవృద్ధి లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. గత జూన్ నెలలో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం

## భువనగిరిలో ఘనంగా రంజాన్ పండుగ

భువనగిరి పట్టణం లోని హైదరాబాద్ చౌరస్తా వద్ద గల ఈద్ గా లో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన లో చేసి సృష్టి కర్త అల్లా దేశ ప్రజలు సుఖ శాంతులతో, సోదర భావంతో, కలిసి మెలిసి ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా లో ముఖ్య అతిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కృష్ణ రెడ్డి, గ్రంథాలయం సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీ వాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు భువనగిరి ఎమ్మార్వో జగన్మోహన్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రామలింగం పాల్గొని మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎం. ఏ. రహీం.వార్డ్ కౌన్సిలర్ ఎండీ లాయిక్ అహ్మద్, షఫీక్ అహ్మద్, జహంగీర్, మజర్, బురహన్, మైనారిటీ నాయకులు ఎండీ ఇల్యాస్, ఎండీ మజర్, ఎండీ షరీఫ్, ఎండీ జకీర్, తదితరులు పాల్గున్నారు.

# మార్చి 25న దమ్మపేట వారాంతపు సంత వేలం పాట

దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మార్చి 25వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు 2026-27 సంవత్సరమునకు గాను గ్రామ పంచాయతీ పరిధిలో వారాంతపు సంత వేలం వేయుటకు రూ.1,15,000 మద్దతు ధర నిర్ణయిస్తూ భద్రాద్రి కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయము వారు ఉత్తర్వులు జారీ చేశారు. వేలం పాటను గ్రామ పంచాయతీ సర్పంచ్, మండల పంచాయతీ అధికారి వారి సమక్షములో నిర్వహించబడుతుంది అని, వారాంతపు సంత వేలంపాటలో పాల్గొనే వారు రూ.5,000 ధరావత్తు సొమ్ము జమ చేయడానికి, వేలం పాట లో పాల్గొనటానికి ఆసక్తి గలవారు సకాలంలో హాజరు కావాలని పంచాయతీ కార్యదర్శి బండి అనంత కుమార్ తెలియజేశారు.

## రంజాన్ వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు పట్టణ కేంద్రంలోని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థన నిర్వహించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యత బలపడాలని, ఆకాంక్షిస్తూ అన్ని మతాల ప్రజలు కలిసి శాంతి సామరస్యంతో జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎం ఏ ఎజాజ్, ఆలేరు మున్సిపల్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, బీజనా భాస్కర్, రపీద్, ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజనా భాస్కర్, శ్రీకాంత్, జట్ట సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# మజీద్ కు ఎల్ఈడీ లైటు అందజేత

రామగిరి మండలం బేగంపేటలోని మజీద్ పరిసరాలు చీకటిగా ఉన్నాయని స్థానిక ముస్లిం పెద్దలు కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ దృష్టికి తీసుకురాగా అధిక సామర్థ్యం కలిగిన ఎల్ఈడీ లైటును శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు రుద్రవేణ మల్లేష్, ఊదరి రమేష్, కుంట బక్కయ్య, అనవేన రాయమల్లు, దుర్కి కొమురయ్య, బర్పటి కొమురయ్య, దాసరి శ్రీనివాస్, గుడెల్లి సురేష్, అనవేన మల్లయ్య, రేగల్ల భరత్, కోరకొప్పుల ప్రేమ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు

పార్టీ మారతానన్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం భేటీ అయ్యారు. గంటకుపైగా సమావేశమయ్యారు. పార్టీలో గౌరవం దక్కడం లేదని ఈ సందర్భంగా మంత్రుల ముందు జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సమస్య ఉంటే అధిష్టానంతో మాట్లాడుదామని, పార్టీ మారే ఆలోచన మంచిది కాదని సూచించారు. దీనికి జీవన్ రెడ్డి పెద్దగా స్పందించలేదు. ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. జీవన్‌రెడ్డి 4 దశాబ్దాలుగా పార్టీలో ఉన్నారని అన్నారు. ఆయనతో అనేక అంశాలు చర్చించినట్లు తెలిపారు. ఆయన ఆవేదనను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ భేటీ అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడారు. తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని చెప్పారు. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారంతో ఇద్దరు మంత్రులను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలుపెట్టారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపు తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానించారు. కానీ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు. జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్నారు. కాగా, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఇవాళ కాంగ్రెస్ పార్టీ లేదని జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మీడియాను లోపలికి అనుమతించకుండా రహస్యంగా చర్చించారు. ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా చేస్తున్నారని సమాచారం.

# రోడ్డు భద్రతకు చర్యలేవి..

**రోడ్లపై ఇదేచ్ఛగా కేజీవిల్స్ తో తిరుగుతున్న ట్రాక్టర్లు..**
**కోట్ల రూపాయల ప్రజాధనంతో రోడ్ల నిర్మాణం...**
**ఇందుర్తి,ముదిమాణిక్యంలో కొత్త రోడ్లను ధ్వంసం చేస్తున్న కేజీ వీల్స్...**
**చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు,సర్పంచులు..**

చిగురుమామిడి మార్చి 21 కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రోడ్లను కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు దారుణంగా ధ్వంసం చేస్తున్నాయి.వ్యవసాయ పనుల కోసం వాడే ఈ కేజీవిజిల్స్ కు ఉండే ఇనుప పట్టీలు తారు రోడ్ల ఉపరితలాన్ని చిద్రం చేస్తూ రోడ్లను ప్రయాణానికి పనికిరాకుండా చేస్తున్నాయి.ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూసిన ఇందుర్తి, గాగిరెడ్డిపల్లె,ముదిమాణిక్యం, నవాబుపేట,తదితర గ్రామాల్లోని ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి రోడ్లు వేస్తే సంవత్సరం తిరగకుండానే రోడ్లను ధ్వంసం చేస్తుంటే తమకు ఎందుకులే అనుకుంటూ ఆయా గ్రామాల సర్పంచులు,ఆర్ అండ్ బి అధికారులు చోద్యం చూస్తున్నారు. అదనపు శ్రమ,ఖర్చు తగ్గుతుందన్న కొందరు ట్రాక్టరు యజమానులు,రైతుల స్వార్థానికి కోట్లాది రూపాయల విలువైన రహదారులు ధ్వంసమవుతున్నాయి.ఎవరూ పట్టించుకోవడం లేదన్న ధీమాతో ఇష్టారీతిన రోడ్లపై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లను పరుగుపెట్టిస్తుండడంతో రహదారులు దారుణంగా దెబ్బతింటున్నాయి.వ్యవసాయ పనుల్లో భాగంగా వరినాట్ల సీజన్‌లో ఇందుకోసం ట్రాక్టర్ల చక్రాలు తీసి వేసి కేజ్ వీల్స్ బిగించి దున్నుతారు.దీనివల్ల ట్రాక్టర్లు బురదలో ఇరుక్కొనే అవకాశం ఉండదు.ఈ చక్రాలను పొలంలో బిగించుకొని దున్నడం పూర్తయ్యాక విప్పివేసి టైర్లు బిగించిన తర్వాతే రోడ్లపైకి రావాలి.అయితే ట్రాక్టర్ల యజమానులు ఈ కాస్త శ్రమ ఎందుకన్న భావంతో ఇంటి వద్దనే కేజ్ వీల్స్ బిగించుకుని పొలాలకు వెళుతున్నారు.దీంతో ఇనుప చక్రాల ధాటికి తారురోడ్లపై గారెలు పడుతున్నాయి.ఈ కేజ్ వీల్స్‌తో ట్రాక్టరు ఒక్కసారి ప్రయాణిస్తే పదేళ్లు ఉండాల్సిన రహదారి రెండేళ్లకే దెబ్బతినిపోతుందని వాహనదారులు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ సీజన్‌లో వందలాది ట్రాక్టర్లు కేజీ వీల్స్ తో ఈ రహదారుల్లో ప్రయాణిస్తున్నాయి.ఎవరైనా అడిగినా సమాధానం చెప్పే పరిస్థితి లేదు.పట్టించుకోవాల్సిన రవాణా శాఖ,రహదారుల శాఖ, పోలీసులు ఈ వాహనాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.కేజ్ వీల్స్‌తో రోడ్డుపైకి వస్తే వాహనాన్ని సీజ్‌చేసి జరిమానా విధించే అవకాశం ఉన్నప్పటికీ, ఎవ్వరూ పట్టించుకోరన్న ధీమాతో ట్రాక్టర్లు కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వచ్చేస్తున్నాయి.దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రహదారులు దెబ్బతిని ప్రయాణానికి పనికి రాకుండా పోతున్నాయి.మరమ్మతులు చేసినా మళ్లీ యథా పరిస్థితే. వీటి దెబ్బకు రోడ్డు మొత్తం నాశనమయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు.రవాణా శాఖ అధికారులతో పాటు రహదారుల శాఖ, పోలీసులు సమన్వయంగా స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.



# “హెల్మెట్ లేకపోతే ప్రాణాలే పోతాయి.

**హెల్మెట్ మీ ప్రాణాలు కాపాడే కవచం.**
**ఒకసారి మత్తుకు బానిసైతే జీవితమే చీకటిలోకి వెళ్ళిపోతుంది.**
**గంజాయి వైపు అడుగు వేస్తే భవిష్యత్తే నశిస్తుంది!**
**సీసీ కెమెరాల వల్ల గ్రామాన్ని కాపాడుకోవచ్చు.**
**గ్రామ పెద్దలు యువకులు సీసీ కెమెరాల ఏర్పాటుకు సిద్ధమైన యువకులు.**
**కాంపల్లిలో పోలీసుల రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఎస్సై ఘాటైన హెచ్చరిక.**



డోర్నకల్ మార్చి 21 – యువతను చెడు మార్గాల నుంచి దూరంగా ఉంచి, సమాజాన్ని సురక్షిత దిశగా నడిపించాలనే లక్ష్యంతో సీరోల్ మండలం కాంపల్లి గ్రామంలో పోలీసులు ఘాటైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై గండ్ర సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి రేపాల ఎల్లమ్మ వెంకట వీరయ్య ఉప సర్పంచ్ పులసాని మహేందర్ రెడ్డి సమక్షంలో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై గండ్ర సంతోష్ స్పష్టం చేస్తూ, రోడ్డు ప్రమాదాలు క్షణాల్లో ప్రాణాలు తీస్తాయని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని గట్టిగా హెచ్చరించారు. “హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడే కవచం” అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.యువతలో పెరుగుతున్న గంజాయి, మత్తు పదార్థాల వినియోగంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. “ఒకసారి మత్తుకు బానిసైతే జీవితమే చీకటిలోకి వెళుతుంది” అని హెచ్చరిస్తూ, అలాంటి అలవాట్లు ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తాయని చెప్పారు. యువత తమ లక్ష్యాలను గుర్తుంచుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.గ్రామ భద్రతను పెంపొందించడంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాల నియంత్రణ సులభమవుతుందని, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం వేగంగా జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు చురుకుగా పాల్గొని పోలీసుల సూచనలను స్వీకరించారు. సమాజంలో అవగాహన పెంచే ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని గ్రామస్థులు కోరారు. ప్రాణ భద్రత, యువత భవిష్యత్తు, గ్రామ శాంతి కోసం పోలీసులు ఇస్తున్న ఈ ఘాటైన సందేశం సమాజంలో మార్పుకు దారి తీస్తుందని ప్రజలు అభిప్రాయపడ్డారు.

# పేదలను, వ్యవసాయ కూలీలను మోసం చేస్తున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు

**కొండమడుగు నర్సింహ్మ**
**పేదలు వ్యవసాయ కూలీలపై అధిక భారాలు**
**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర**
**రాష్ట్ర బడ్జెట్లో విద్య వైద్యం ఉపాధి రంగాలకు తగినన్ని నిధులు లేవు**
**ప్రజా వ్యతిరేక బడ్జెట్ పై ప్రజలు ఉద్యమించాలి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 21 పేదలపైన, వ్యవసాయ కూలీల పైన అనేక భారాలను మోపుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకుండా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు. శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా, ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ దేశంలోని గ్రామీణ ప్రాంత పేదలకు, వ్యవసాయ కూలీలకు కీలకంగా ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి పేరు మార్చి, బడ్జెట్లో నిధులు కోత విధించి అనేక భారాలు మోపారని విమర్శించారు. అదే బాటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలను, కూలీలను విస్మరించిందని తెలిపారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొటేషన్ చెప్పి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి అందుకు భిన్నంగా బడ్జెట్ ను ప్రతిపాదించారని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలుకు ఎలాంటి నిర్దిష్టమైన ప్రతిపాదనలు లేవని పేర్కొన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి లాంటి కీలకమైన రంగాలకు తగిన నిధులు కేటాయించలేదని తెలిపారు. సంక్షేమ రంగాలకు పెద్ద ఎత్తున కోత పెట్టారని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి 40 శాతం నిధులు కేటాయించలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న ఇండ్లకు, కొత్త ఇందిరమ్మ ఇండ్ల కోసం ఒక్క పైసా కూడా ఈ బడ్జెట్లో చూపలేదని విమర్శించారు. భూమిలేని వ్యవసాయ కూలీలను ఆదుకుంటామని హామీలు చెప్పిన ఈ ప్రభుత్వం కేవలము రూ. 6 కోట్లు కేటాయిస్తే భూమిలేని కుటుంబాలకు రూ.12 వేలు చొప్పున ఎప్పటికీ ఇవ్వగలరని ప్రశ్నించారు. కౌలు రైతులను విస్మరించారని, భూ నిర్వాసితులను ఆదుకోవడం, పునరావాసం కల్పించడం, భూమి మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు ప్యాకేజ్ గురించి కనీసం ఈ బడ్జెట్లో ప్రస్తావించలేదని అన్నారు. ఈ విధంగా అన్ని వర్గాలను రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కూలీలు, పేదలు సంఘటితంగా ఐక్యంగా ఉద్యమించాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, సల్లూరి కుమార్, కూకుట్ల చొక్కాకుమారి, కమిటి సభ్యులు అందెల జ్యోతి, దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, మెతుకు అంజయ్య, బొల్లెపల్లి కిషన్, కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# భారత్ పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గ్రామీణ ప్రాంతంలో బంకు సేవలు అభినందనీయం**
**ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**



కొండమల్లేపల్లి మార్చ్21 – నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలోని చిన్నఅడిశెర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సంజీవిని ట్రస్ట్ ఎదురుగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్ ను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ తన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో బంక్ ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులకు, వ్యవసాయ యంత్రాలు ఉన్న రైతులకు మేలు జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పెట్రోల్ బంకు నిర్వాహకులు హైదరాబాద్ బడంగపేట మాజీ కౌన్సిలర్ ఆనంద్ రెడ్డి శోభ లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



# ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను మోసం చేసిన రాష్ట్ర బడ్జెట్

**భువనగిరి బి ఆర్ ఎస్**
**అధికారం కోసం బూటకపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్**
**ఏ ఒక్క హామీని నెరవేర్చని రేవంత్ రెడ్డి**
**కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటం**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 21 ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను మోసం చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు బడ్జెట్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిందని, ఆరు గ్యారెంటీలకు బీసీ, ఎస్సీలకు ప్రత్యేక సబ్ ప్లాన్లు ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చి ఈ బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. అధికారంలోకి రావడానికి మాత్రమే ఆరోజు అనేక తప్పుడు హామీలు ఇచ్చి, అవి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు.

ప్రతి కులవృత్తులకు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యేకంగా నిధులు కేటాయించేరని, కానీ ఈ బడ్జెట్లో ఏ ఒక్క సామాజిక వర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. గొర్రెలు, చేపల పెంపకం దారులకు 2 లక్షల రూపాయలు ఇస్తానని దళిత బంధు ప్రతి ఒక్క దళితులకు 12 లక్షల రూపాయలు ఇస్తానని, బీసీ బందు ప్రతి ఒక్కరికి ఇస్తానని, రైతుబంధు సంవత్సరానికి మూడు పంటలకు ఇస్తానని, పెన్షన్ 4000 ఇస్తానని, మహిళలకు 2500, ప్రతి ఆడపిల్ల పెళ్ళికి లక్ష రూపాయలతో పాటు, తులం బంగారం ఇస్తానని అనేక మాయమాటలు చెప్పి బడ్జెట్లో ఏ ఒక్క పథకానికి కూడా ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న రోజులలో ప్రజల కోసం టిఆర్ఎస్ పార్టీ తరపున అనేక పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇట్టబోయిన గోపాల్, కౌన్సిలర్లు నాకోటి నగేష్, చీమల రాజు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నర్సింగరావు గారు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తాడూరి బిక్షపతి, ఇక్బాల్ చౌదరి, కాజం, అంజద్, సూరిపంగా సుభాష్, గుజ్జ పవన్, డొప్ప వెంకటేష్, బచ్చు వెంకటేష్, సైదులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# “ రైతులు పురుగుమందుల వాడకంపై అవగాహన మరియు ర్యాలీ

చిగురుమామిడి మార్చి 21 లంబాడిపల్లి లో నీ గ్రామ రైతులకు డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ – నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు మరియు ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు పంట పరిశీలన చేస్తూ ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటితేనే పురుగుమందులు పిచికారి చేయాలని,అలాగే పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తప్పక రక్షణ దుస్తులు(పి. పి. ఈ )ధరించాలని, అనగా ముఖానికి మాస్క్, తలకి హెల్మెట్,శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు, కళ్ళకి అద్దాలు, చేతులకు గ్లౌజులు, కాళ్ళకి బూట్లు వేసుకొని స్ప్రే చేయాలని,అలాగే ఎరుపు రంగు గుర్తు కలిగినటువంటి మోనో మరియు ఇతర మందులు వాడరారని, అలాగే పర్యావరణానికి హాని కలిగించే పురుగుమందుల వాడకాన్ని తగ్గించి, కషాయాలు వాడాలని ,పురుగు మందులు కొట్టేటప్పుడు రెండు మూడు రకాల పురుగు మందులు కలిపి కొట్టరాదని, మార్కెట్లో రిజిస్టర్ చేయబడిన పురుగుమందులను మరియు కాంబినేషన్ రూపంలో ఉన్న పెస్టిసైడ్స్ వాడాలని, రైతులు .రైతులు కూలీలకు కనీస వేతన చట్ట ప్రకారం కూలీ డబ్బులు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, . పైన చెప్పిన విషయాలను తప్పక ఆచరిస్తూ తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణను కాపాడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. సి. ఐ సమన్వయకర్తలు రామారావు, సాయికిరణ్, రాజు, మమత, జితేందర్ మరియు రైతులు ఫాల్గొనడం జరిగింది.



# పశువుల సంత బహిరంగ వేలం పాట తేదీని పొడిగించండి

**పాలకవర్గంతో చర్చలు జరిపాకనే తేదీని ఖరారు చేయాలి**

**బహిరంగ వేలంలో నిబంధనలను సరలించాలి**

**సర్పంచ్ వార్డు సభ్యులను పరిగణలోకి తీసుకోవాలి**

**డిపాజిట్ డిడిని 10 లక్షల నుండి 5 లక్షలకు తగ్గించాలి**

**గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల తీవ్ర ఆరోపణలు**



**కొండమల్లేపల్లి మార్చ్ 21** కొండమల్లేపల్లి మండల కేంద్రం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి తను పాలకవర్గ గ్రామపంచాయతీ వార్డు సభ్యులను ఖాతరు చేయకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని వార్డు సభ్యులు 14 మందికి గాను 11 మంది విలేకరుల సమావేశంలో పాల్గొని సర్పంచి నిర్ణయాలను వ్యతిరేకించారు. గత నెల రోజులుగా పశువుల సంత పై సర్పంచి గాని, కార్యదర్శి గాని పట్టించుకోకుండా ఇప్పుడు హడావుడిగా పండుగ దినాలు, సెలవు దినాలు ఉన్న సమయంలో తక్కువ సమయం ఇచ్చి పశువుల సంత కాంట్రాక్టు బహిరంగ వేలం తేదీలను పాలకవర్గ సభ్యుల ప్రమేయం లేకుండా నిర్ణయించి ప్రకటించడం సరైన విధానం కాదని విలేకరుల సమావేశంలో ఆ 11 మంది వార్డు సభ్యులు తప్పుపడుతూ సర్పంచ్ నిర్ణయాలను వ్యతిరేకించారు. ఇప్పటికైనా సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిలు పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేయాలని అన్ని చర్చించాకనే పశువుల సంత బహిరంగ వేలం పాట పెట్టాలని, వార్డు సభ్యుల లక్ష్యం కూడా పశువుల సంత బహిరంగ వేలం పెట్టాలని ఉందని అన్నారు. గ్రామపంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్ అన్ని వార్డులు తిరుగుతూ వార్డ్ మెంబర్లకు ఇంటిమేషన్ లేకుండా వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో వీధిలైట్లు సరిగ్గా లేవని, బోరు మోటర్లు వేయడం లేదని ఎంత చెప్పినా వార్డు మెంబర్ల మాటలు లెక్కచేయడం లేదని ఆరోపించారు. పండుగ రోజు పాలకవర్గ సమావేశం తేదీని ఖరారు చేయడం ఇదేమిటని తేదీని మరో తేదీకి మార్చాలని సమాచారం ఇచ్చిన పట్టించుకోకుండా పాలకవర్గాన్ని లెక్కచేయకుండా పశువుల సంత బహిరంగ వేలం తేదీని వారిద్దరే ఖరారు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా పశువుల సొంత బహిరంగ వేలం తేదీని మార్చి, సంతాప్ బహిరంగ వేలంలో సామాన్యులు కూడా పాల్గొనే విధంగా డిపాజిట్ డీడిని తగ్గించాలని కోరినారు. విలేకరుల సమావేశ కార్యక్రమంలో 11 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో ఒకటో వార్డు సభ్యురాలు బూడిద మంజుల భర్త మల్లేష్ యాదవ్, రెండో వార్డు సభ్యులు ఎలిమినేటి సాయి, ఐదో వార్డు సభ్యులు బత్తుల మమత భర్త విజయ్, ఆరో వార్డు సభ్యులు ఊరే నగేష్, ఏడవ వార్డు సభ్యులు నజీర్ మౌలానా,ఎనిమిదోవ వార్డు సభ్యులు గంట మల్లేష్, , తొమ్మిదోవ వార్డు సభ్యులు బొడిగ శంకర్ గౌడ్, పదో వార్డు సభ్యులు బిజిలి లింగయ్య, పన్నెండో వార్డు సభ్యులు అందుగుల పూజ భర్త వెంకటేష్, 13వ వార్డు సభ్యులు పర్వతం కొండలు,14 వ వార్డు సభ్యులు వసుకుల బక్కులయ్య ఉన్నారు.

## మేము సైతం సత్యంత సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీవీ బహూకరణ



**ఆలేరు మార్చ్ 21 :-** మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలేరు మండలం, శ్రీనివాసపురం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నీ విద్యార్థిని విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించడం కొరకు, ఆన్లైన్ విద్య విధానం పై అవగాహన కలగడం కొరకు ప్రధానోపాధ్యాయులు మడిపల్లి నరసింహులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సమీక్షంలో శనివారం మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు టీవీ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి వడ్ల శోభన్ బాబు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మేము సైతం సత్యం సేవా సంస్థ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లినందుకు వారికి కృతజ్ఞతలు, ఇలాంటి సేవాస్ కార్యక్రమాలు విద్యార్థులకు సమాజానికి ఎంతో దోహదపడతాయని అన్నారు, అనంతరం మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కోన్ రోజు వెంకటేశ్వరరావు ఈ సంస్థ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అనాధ పిల్లలకు అనాధ వృద్ధులకు నిరుపేద కుటుంబాలకు వికలాంగులకు సంబంధించిన ఏదైనా సమాచారం దృష్టికి వచ్చిన విషయంపై మా వంతు సహాయ సహకారాలు మాకు సాధ్యమైనంతవరకు ఈ సంస్థ ద్వారా అందించడం కొరకు ఈ సంస్థ నిరంతరం పనిచేస్తుంది అన్నారు. ఈ సంస్థ ఎలాంటి లాభాలు సపేక్ష లేకుండా కులమతాలకు అతీతంగా మండలంలోని గత రెండు సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సేవా దృక్పథంతోనే కార్యక్రమాన్ని ముందు తీసుకెళ్తానని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలకు కలిసి మానవసేవే మాధవసేవ అనే నినాదంతో సేవాభావం కలిగి ఉన్న సుమారు 20 మంది సభ్యులు కలిసి సేవా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, మేము సైతం సమిత ఒక్కటి హావు తీర్చాను అని, ఠాగూర్ సిద్ధాంతం ప్రకారం మేము ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తుంగ కుమార్, కోశాధికారి చిక్క శ్రావణ్, సంస్థ సభ్యులు దూసరి మురళీధర్ గౌడ్, భీమ గాని రమేష్ ఎర్రగోళ్ల పాండు, కందాడి ప్రకాష్ రెడ్డి, సద్దాం ఉపేందర్, క్రాంతి నాయక్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన అయినాల చైతన్య మహేందర్ రెడ్డి



**తుర్కపల్లి మార్చ్ 21** రంజాన్ పండుగ పురస్కరించుకొని శనివారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి తుర్కపల్లి మండలం లోని తన సొంత ఊర్లో తిరుమలపూర్ లో ముస్లిం సోదరులకు కలిసి రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## సైదాపూర్ యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా ముత్యాల మల్లేష్ యాదవ్ ఎన్నిక..

**పూర్తి స్థాయి మండల కమిటీ ఎన్నిక పట్ల యాదవుల హర్షం..**



**సైదాపూర్ మార్చి 21** యాదవ సంఘం సైదాపూర్ మండల కమిటీని శనివారం పూర్తిస్థాయిలో ఎన్నుకున్నట్లు యాదవ సంగం నాయకులు తెలిపారు. సైదాపూర్ యాదవ్ సంఘం మండల అధ్యక్షుడిగా పెరుకపల్లే గ్రామానికి చెందిన ముత్యాల మల్లేష్ యాదవ్ ను ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా ఆసరి రాజు,దుమ్మాల కొమురయ్య,సహాయ కార్యదర్శులుగా భాషవేని కిరణ్,బండి రమేష్,కోశాధికారి మాదం స్వామి,సలహాదారులుగా మండల కొమురయ్య,భాషబోయిన రవీందర్,కార్యవర్గ సభ్యులు నలువల రాజు,బావు రాజయ్య,కాశవేణి రవీందర్,పిల్లి కొమురయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు..యాదవ సంఘం సమస్యలపై,యాదవ సంఘం అభివృద్ధి,హక్కుల సాధన కోసం కోసం పాటుపడతానని అధ్యక్షులు ముత్యాల మల్లేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బావు తిరుపతి తెలిపారు. యాదవులు రాజకీయ,సామాజిక, ఆర్థిక రంగాల్లో రాణించాలని మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు.యాదవ సంఘం మండల స్థాయి కమిటీని పూర్తిస్థాయిలో వేసిన సందర్భంగా యాదవులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

**రామగిరి మార్చి 21** రామగిరి మండలంలో శనివారం ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్ర వారం సాయంత్రం శవ్వాల్ నెల వంక కనిపించడంతో శనివారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఈద్గాకు వెళ్ళి నమాజ్(ప్రత్యేక ప్రార్థన) చేశారు. అలాగే తమ తమ ఇండ్లలో తీపి వంటకాలు చేసి బంధుమిత్రులకు పంపిణీ చేశారు. ఈద్గాలో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో మంజూర్, రహీముద్దీన్, ముజీఫ్, ఆలీం, సలీం, రఫీ, జబ్బర్ ఖాన్, జాఫర్, అహ్మద్ ఖాన్, ఇంతియాజ్, మతిన్ ఖాన్, ఆల్ఫాన్ ఖాన్, వసీం ఖాన్, మేరాజ్ ఖాన్, హబీబ్, తాజ్, జమీల్ తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై తాడవేన శ్రీనివాస్ ఆధ్వర్యంలో బంధో భస్తు నిర్వహించారు.

## నాన్ డ్యూటీ పెయిడ్ 39 మద్యం బాటిల్ల స్వాధీనం



**సిటీ క్రైమ్ బ్యూరో మార్చ్ 21 :-** ఎయిర్పోర్టుకు సమీపంలో ఉన్నటువంటి పహాడ్ షరీఫ్ వద్ద ఎస్టిఎఫ్ సి అండ్ డి టీముల సీఐలు వెంకటేశ్వర్లు నాగరాజు సిబ్బంది కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ వాహనాల తనిఖీల్లో 39 నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం బాటిళ్ల ను ఢిల్లీ, గోవా ప్రాంతాల నుంచి వచ్చినట్లు గుర్తించారు. మద్యం బాటిల్లను మీర్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐలు తెలిపారు.

## పేదవారి ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్లు.

**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తాం.**

**దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్**



**కొండమల్లేపల్లి మార్చ్21** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలోని గౌరికుంట తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని గుంటిమడుగు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి (జాతర) బ్రహ్మోత్సవాలలో పాల్గొని, స్వామి వారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ ను, ప్రజా ప్రతినిధులను శాలువాతో సత్కరించారు. అక్కడనుండి జాటావత్ తండాలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ద్వాజస్తంభం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు

# వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్లో నిధుల కేటాయింపులు ఎక్కడ?

**చేయూత పెన్షన్స్ పెంపుకు నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం**

**ఎన్ పి ఆర్ డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాల దగ్ధం**




**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 21**
వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి నిధుల కేటాయింపులో నిర్లక్ష్యంపై రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురుపంగా ప్రకాష్, వనం ఉపేందర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి నిధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన 3,24,234 కోట్ల బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 5 శాతం నిధులు కేటాయించాలని,కానీ బడ్జెట్ కేటాయింపుల్లో వికలాంగుల సంక్షేమ శాఖను పూర్తిగా విస్మరించారన్నారు. 2025-26 బడ్జెట్లో 77 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2026-27 బడ్జెట్లో నిధుల కేటాయింపులో ఎలాంటి పురోగతి లేదు.మహిళా,శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖకు 3143 కోట్లు కేటాయించిందని, ఇందులో వికలాంగుల సంక్షేమనికి ఎంత కేటాయించారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేయూత పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 2025-26 బడ్జెట్లో 14,628.91 కోట్లు కేటాయిస్తే 2026-27 బడ్జెట్లో 14,861 కోట్లు కేటాయించారు. 2023 డిసెంబర్లో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలనలో చేయూత పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తులు చేసుకుంటే బడ్జెట్లో 232.09 కోట్లు అదనంగా కేటాయించిన ప్రభుత్వం అర్హులైన 2 లక్షల మందికి కొత్తగా పెన్షన్స్ మంజూరు చేస్తామని ప్రకటించడం అంటే చేయూత లబ్ధిదారులను మోసం చేయడమే అవుతుందన్నారు .పుట్టిన బిడ్డ నుండి 5 ఏండ్ల లోపు వయస్సున్న పిల్లలో పుట్టుకతో వచ్చే వైకల్యాలను గుర్తించి, శాశ్వత అంగవైకల్యంగా మారకుండా నివారించడానికి ప్రకటించిన బాలభరోసా పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా పథకాన్ని ఏవిదంగా అమలు చేస్తారని వారు ప్రశ్నించారు.వికలాంగులకు సహాయ పరికరాల కొనుగోలు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించలేదన్నారు.ప్రభుత్వ కార్యాలయలను వికలాంగులు వినియోగించుకునెందుకు అనుకూలంగా లేని 95 శాతం ప్రభుత్వం కార్యాలయాలను వికలాంగులు వినియోగించుకునే విదంగా మార్చడానికి బడ్జెట్లో నిధులు కేటాయించలేదని తెలిపారు. బడ్జెట్లో స్పెషల్ ఎడ్యుకేషన్ అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించింది.ఇంటర్మీడియట్ చదువుతున్న వికలాంగులకు రేట్రోఫిట్టెడ్ మోటారైజ్డ్ వాహనాలను అందించాలని బడ్జెట్లో ప్రస్థావించిన ప్రభుత్వం, నిధులు మాత్రం కేటాయించలేదు. వికలాంగుల మధ్య జరిగే వివాహలను ప్రోత్సహిస్తూ 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని ప్రకటించిన ప్రభుత్వం నిధులు మాత్రం కేటాయించలేదన్నారు. వికలాంగులలో ఆర్థిక అభివృద్ధి కోసం వికలాంగులతో 18,000 స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం బడ్జెట్లో మాత్రం నిధుల కేటాయింపు ప్రస్తావన లేదని,వైద్య, ఆరోగ్య శాఖకు 13,629 కోట్లు కేటాయించిన ప్రభుత్వం, రాష్ట్రంలో పెరుగుతున్న మానసిక ఆరోగ్య సమస్య కోసం నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.రాష్ట్ర బడ్జెట్లో కాంట్రాక్టులు , కమిషన్స్ కోసమే నిధులు కేటాయించారు తప్ప ప్రజల అభివృద్ధి, సంక్షేమనికి నిధుల కేటాయింపుల్లో నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ను సవరించి వికలాంగుల సంక్షేమనికి నిధుల కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు.మార్చి 21 న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, జిల్లా కోశాధికారి కొత్త లలిత, మండల నాయకులు పాండాల శ్రీహరి, ఎండి సలాం, గోపి, దండ బోయిన గణేష్, రాసాల నవీన్, కృష్ణయ్య, ఉద్దామర్రి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ రజక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక.



**ఆలేరు మార్చ్ 21 :-** ఆలేరు మండల కేంద్రంలోని కొలనుపాక గ్రామంలో బాపూజీ రజక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మామిడాల బాల మల్లేష్, ఉపాధ్యక్షులు మామిడాల అంజయ్య, మామిడాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి మామిడాల బాబు, కార్యదర్శి మామిడాల భానుచందర్, కోశాధికారి మామిడాల సాగర్, సహాయ కార్యదర్శి ఏదునూరి భాస్కర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు మామిడాల నర్సులు, మామిడాల సోమయ్య, మామిడాల అంజయ్య, బిక్షపతి, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వర ఆలయంలో ఉగాది పంచాంగం

**ఆలేరు మార్చ్ 21 :-** ఆలేరు మండలం మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామంలో కాశీ విశ్వేశ్వర ఆలయంలో ఉగాది పంచాంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ ఉపసర్పంచ్ గాజుల దశరథ, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య కొంతం, శ్యామ్ వార్డు సభ్యులు, కోరుకొప్పుల సావిత్రి, కిష్టయ్య, అచ్చిని బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## మొన్న భార్య ...నేడు భర్త ఆత్మహత్య

కరీంనగర్ టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ నెల 18వ తేదీన చంద్రశేఖర్ భార్య దివ్య ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన చంద్రశేఖర్.. ఇల్లంతకుంట మండలం సీతంపేటలోని అత్తగారింట్లో ఉరివేసుకున్నాడు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేటకు చెందిన దివ్య(30)కు 2016లో దేసు చంద్రశేఖర్తో వివాహమైంది. ప్రస్తుతం వీరు కరీంనగర్లోని హనుమాన్నగర్లో ఉంటుండగా.. చంద్రశేఖర్ టూటౌన్లో ఎస్సైగా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు కొడుకులు.చంద్రశేఖర్ రోజుమాదిరిగా మంగళవారం ఇద్దరు పిల్లలను పాఠశాలలో వదిలి డ్యూటీకి వెళ్లాడు. కాగా దివ్య కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఆమె గన్నేరుపూలు, ఆకులు మిక్సీ చేసుకొని తాగింది. విషయాన్ని తల్లిదండ్రులకు ఫోన్చేసి చెప్పింది. సమాచారం తెలిసిన భర్త దివ్యను హైదరాబాద్లోని హాస్పిటల్కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా, దివ్య మృతికి చంద్రశేఖర్ కారణమని.. ఆమె అంత్యక్రియల సందర్భంగా ఎస్సైపై సీతంపేట గ్రామస్తులు దాడి చేశారు. ఆ సమయంలో ఆ దాడిని దివ్య తండ్రి అడ్డుకోవడం గమనార్హం. ఈ క్రమంలో భార్య మృతిని తట్టుకోలేని చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా ప్రభుత్వ బడ్జెట్ ఇది - ప్రజల ప్రశంసలు అందుకున్న బడ్జెట్

## తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

**సిటీ బ్యూరో మార్చ్ 21 :-** రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా, ప్రజల ప్రయోజనాలే పరమావధిగా, తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, అందుకు నిదర్శనం 2026- 27 ఆర్థిక బడ్జెట్ అని, ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం,దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందడగు వేస్తుందని అందుకు కాంగ్రెస్ నాయకత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు అందజేస్తున్నానని, తెలంగాణ బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రికార్డ్ స్థాయి పెట్టుబడులను ఆకర్షిస్తూ ముందుకు సాగుతూ ప్రజలు చెల్లించే ప్రతి పైసాకు కాపలాధారుగా ఉంటూ వారి అభ్యున్నతి కోసమే ఈ బడ్జెట్ అత్యంత చిత్తశుద్ధితో రూపొందించడం జరిగిందని అన్నారు. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన ప్రగతిని సాధించిందని దేశ జిడిపి వృద్ధిరేటు 9.8 శాతం నుండి 8 శాతానికి తగ్గి మందగమనంలో ఉన్నప్పటికీ తెలంగాణ వృద్ధి రేటు 10.6 శాతం నుండి10.7 శాతానికి మెరుగుపడడం విశేషమని అన్నారు. ప్రస్తుతం ధరల ప్రకారం రాష్ట్ర జి ఎస్ డి పి 17,82,198 కోట్ల రూపాయలకు చేరిందని దేశ సగటు వృద్ధిరేటు కంటే తెలంగాణ 2.7 శాతం అధిక వృద్ధిని నమోదు చేస్తుందని ఇందుకు ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం సమన్వయంతో పని చేయడమే అని అన్నారు. దేశ జిడిపిలో మన రాష్ట్రం ఐదు శాతం వాటాతో బలమైన గ్రోత్ ఇంజన్ గా నిలుస్తుందని మన ప్రభుత్వ ఆర్థిక విధానాలు సరియైన దిశలో సాగుతున్నాయి అనడానికి ఈ గణాంకాలే నిదర్శనమని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశగా బడ్జెట్ రూపొందించడం అభినందనీయమని, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి బడ్జెట్లో పెద్దపీట వేశారని దీనితో వారి సంక్షేమానికి మరింత సంక్షేమ కార్యక్రమాలు అందే అవకాశం ఉందని అన్నారు.

**మధ్యాహ్న భోజనం పేదలకు వరం..** ముఖ్యంగా బడ్జెట్లో ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు పెద్దపీట వేసిందని జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు బడ్జెట్లో నిధులు కేటాయించడం పేద విద్యార్థుల పాలిట వరం అని ఇది అభినందనీయమని, ప్రస్తుతం పాఠశాల వరకే ఈ పథకం అమలు జరుగుతుందని దీని కాలేజీ విద్యార్థులకు కూడా అమలు చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించి ఇప్పుడు అమలులో పెట్టిందని



పాఠశాలల్లో "ముఖ్యమంత్రి బ్రేక్ ఫాస్ట్ స్కీములు" కూడా ఈ బడ్జెట్లో ప్రతిపాదించడం స్వాగతించదగ్గ అంశమని ఈ పథకంతో ఇరవై ఒక్క లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందడం అభినందించదగ్గ అంశమని అన్నారు. ఏది ఏమైనా శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి దార్శినితకు నిదర్శనమని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

# శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా ఇఫ్తార్ వేడుకలు

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మోకిలా సీఐ వీరబాబు



**శంకర్ పల్లి మార్చి 21** శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శంకర్‌పల్లి మండలం మైనారిటీ అధ్యక్షులు ఫయుం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మోకిలా సీఐ వీరబాబు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ నెల పవిత్రత, ఉపవాసం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రముఖులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని వ్యక్తం చేశారు.

# చందిప్ప నుంచి పర్వేద వరకు రహదారి పనులకు శ్రీకారం

## గ్రామ అభివృద్ధికి ముందడుగు వేసిన చందిప్ప గ్రామ ప్రజలు

## సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు యువకులతో కలిసి రోడ్డు పనుల ప్రారంభం



**శంకర్ పల్లి మార్చి 21** శంకర్ పల్లి మండలం చందిప్ప గ్రామంలో గ్రామ అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది. చందిప్ప గ్రామం నుంచి పర్వేద వరకు రహదారి నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మల్లికార్జున్, ఉప సర్పంచ్ లింగంపల్లి లక్ష్మి, వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు కలిసి ప్రారంభించారు. గ్రామ ప్రజలకు రాకపోకలు సౌకర్యంగా ఉండేలా ఈ రహదారి నిర్మాణాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ రహదారి నిర్మాణంలో గ్రామ యువకులు చురుకుగా పాల్గొని తమ వంతు సహకారం అందించడం విశేషం. గ్రామ అభివృద్ధి కోసం యువత ముందుకు రావడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. రహదారి పూర్తయితే గ్రామ ప్రజలకు ప్రయాణం సులభం కావడంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కలిసి పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

# రంజాన్ ప్రార్థనలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి మార్చ్ 21 :-** పవిత్ర రంజాన్ పండుగ పర్వదిన శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తా ఖాజా నగర్ లోని ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ విచ్చేసి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ఈద్గా వేలమంది ముస్లిం సోదరులు ఒకేచోట ప్రార్థనలు చేసుకోవడానికి ఎంతో అనుకూలంగా ఉందని, ఈద్గా అభివృద్ధికి మీ అందరితో పాటు ముందుండి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దేవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సహనాన్ని, దానదయా గుణాన్ని, సోదరభావాన్ని, శాంతి సామరస్యాలను పెంపొందించే పవిత్ర పర్వదినం రంజాన్ ను ముస్లిం సోదర సోదరీమణులందరు ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు పట్వారి శశిధర్, గోపాల్, నీరుడి రాజు, గుడ్ల శ్రీనివాస్, లింగం, సుధాకర్, మోజెస్, బుల్లెట్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీని అవమానించిన అధికారులకు కఠిన హెచ్చరిక : గిరివర్ధన్ రెడ్డి గర్జన





**కుత్బుల్లాపూర్ మార్చ్ 21 :-** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుచిత్ర సెంటర్ సహా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు కేవలం రెండు గంటల్లోనే తొలగించడం పై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మెద్చల్-మల్కాజిగిరి జిల్లా జనరల్ సెక్రటరీ గిరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇది పూర్తిగా పక్షపాత వైఖరి. ఇతర పార్టీల ఫ్లెక్సీలను అలాగే ఉంచి, ప్రజల చేత ఎన్నుకోబడిన ఎంపీ ఫ్లెక్సీలను మాత్రమే లక్ష్యంగా తీసుకుని తొలగించడం చాలా దురదృష్టకరం. ఇది ఎంపీ పై అవమానం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యాన్ని అవమానించడం కూడా అని, ఈ చర్యల వెనుక ఉన్న అధికారులపై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి అని, లేకపోతే బీజేపీ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాము అని ఘాటుగా హెచ్చరించారు. ఈ ఘటనపై వెంటనే విచారణ చేపట్టి, ఎవరి ఆదేశాలతో ఈ చర్యలు జరిగాయో వెల్లడించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో డిప్యూటీ కమిషనర్ ని కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో కట్టా కుమార్, గరిగె శేఖర్, పులి బాలరాం, కంది శ్రీరాములు, భీమ్ రాజ్, నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన సంగీత గాత్ర కచేరి, భరతనాట్య ప్రదర్శనలు



**మాదాపూర్ మార్చ్ 21** మాదాపూర్ లోని శిల్పారామంలో రెండు రోజులు అంజనా చౌదరి ఆధ్వర్యంలో సృజన ఉగాది సంబరాలు 2026 ఉత్సవాలను నిర్వహించారు. శనివారం డాక్టర్ శేషులత విశ్వనాథ్ సంగీత గాత్ర కచేరి అలరించింది. మాధవి లత శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, మూషిక వాహన, గురు బ్రహ్మ, విన్నపాలు, గరుడ గమన, వీణ పుస్తక దారిని, నటేశ కౌతం, గణపతి స్తుతి మొదలైన అంశాలను శ్రీనిక, శ్రీ శరణ్య, అవంతి, సాయి స్నేహ, శ్రీనిత, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్ మార్చ్ 21 :-** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని సాయిబాబా నగర్ లో ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన సందర్భంలో ఈద్ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈద్ అనేది మనల్ని సమాజంగా దగ్గర చేసుకునే కరుణ, ఉదారత, ఐక్యత వంటి విలువలను ఆలోచించే సమయం. ఈ పండుగ ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం, సమృద్ధిని, ఐశ్వర్యం తీసుకురావాలని, అన్ని సమాజాల మధ్య సోదరభావాన్ని మరింత బలపరచాలని కోరుకుంటున్నాను అని అందరికీ ఆనందం, ఆరోగ్యం, నిరంతర అభివృద్ధి కలగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ భాషా, ఖలీల్, బహదూర్ ఖాన్, గౌస్ ఖురేషి, బబ్లు, సలీం, రజాక్ బాయ్, ముజాహిద్, ఆసిఫ్, లతీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, సిహెచ్ బుచ్చిరెడ్డి, మన్నే రాజు, సంజీవ్, శంకర్, టైగర్ రాములు, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

## ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

## హైదరాబాద్ ద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రంజాన్ శోభ కనిపించింది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద వేలాదిగా ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వందలాది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. అలాగే పాతబస్తీ, యనమలకుదురు ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు ఇవాళ(శనివారం) ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్నాయి. మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు. పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. మక్కా మసీదులో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు, భారీ ఇఫ్తార్ విందుల కోసం పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మీరాలం ట్యాంక్ వద్ద ఉన్న ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకుంటున్నారు. మరికొద్దిసేపట్లో సామూహిక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్, క్విక్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీ నేపథ్యంలో మీరాలం పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. ఈనెల 19న నెలవంక కనిపించకపోవడంతో భారతదేశంలో రంజాన్ పండుగను శనివారం జరుపుకుంటున్నారు.

# కె.యం.ప్రతాప్ కి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు



**కుత్బుల్లాపూర్ మార్చ్ 21 –** రంజాన్ పండుగ సందర్భంగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ కి శుభాకాంక్షలను తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ బాబు మియా, కుతుబ్షాహీ మసీద్ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్, మహ్మద్ రియాజ్, మహమ్మద్ లియాకత్ అలి తదితరులు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ నియోజకవర్గం ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరస్వామినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గార శ్రీనివాస్, శ్రీ రామాంజనేయ యువజన సంఘం కోశాధికారి బూడిద రఘురాముల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు

## అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్‌ను సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. నిందితుల్లో ఒక్కరైన కౌశిక్ రవి ఇచ్చిన సమాచారంతో నాలుగు బృందాలుగా ఏర్పడిన సిట్ ఎట్టకేలకు అతణ్ని పట్టుకుంది. హైదరాబాద్‌లోనే అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకోవడం గమనార్హం. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ పార్టీకి అభిషేక్ సింగ్ డ్రగ్స్ సప్లై చేశాడు. హైదరాబాద్ క్షఖీఖీ వద్ద అభిషేక్ సింగ్ నుంచి రోహిత్ డ్రైవర్ శరత్ డ్రగ్స్ కొనుగోలు చేశాడు. అనంతరం పార్టీలో నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి, రితేశ్‌రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్, అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి డ్రగ్స్ వినియోగించారు. నమిత్ శర్మ మూడు రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రక్త పరీక్షల్లో బయటపడగా.. పైలట్ రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, అర్జున్ రెడ్డి మద్యంలో కొకైన్ కలుపుకుని తాగినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ౼ాజాగా, అభిషేక్ సింగ్ పోలీసులకు చిక్కడంతో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిషేక్ సింగ్ నుంచి ఇంకా ఎవరెవరూ డ్రగ్స్ కొనుగోలు చేశారు? అనే విషయంపైనా కూపీ లాగుతున్నారు సిట్ అధికారులు. మరోవైపు అతని ఫోన్‌లో కీలక డేటా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అభిషేక్ సింగ్ సెల్ ఫోన్ డేటాను విశ్లిస్తున్నారు

# విద్యాశాఖకు అరకొర నిధులే

**రాష్ట్ర బడ్జెట్ లో విద్యాశాఖకు తీరని అన్యాయం యుఎస్ఎఫ్ఐ**

**అరకోరా నిధులతో విద్యారంగం ఎలా అభిరుద్ధి చెందుతుంది**



మేడ్చల్ మల్కాజ్గిరి :- రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బుడ్జెట్ లో విద్యారంగానికి తీవ్ర నష్టం జెరిగింది అని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎం.చంద్రకాంత్ తీవ్ర ఆవేదన వెక్తం చేసారు. ఈ సందర్బంగా ఒక పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026-27 బడ్జెట్లో రూ.3,24,234 కోట్లలో విద్యాతా ఖకు కేటాయించిన రూ.26,674 కోట్లు కేవలం 8.2 శాతం మాత్రమే. ఇది ఈ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ఇచ్చిన 15 శాతం హామీకి విరుద్ధంగా ఉన్నది. ఈ ప్రభుత్వం మూడవ సారి ప్రవేశపె ట్టిన బడ్జెట్ లో కూడా మొండి చెయ్యి చూపింది. ఇలా అయితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎలా మారుతుందో ప్రభుత్వమే చెప్పాలి. గత సంవత్సరం బడ్జెట్ కంటే కేవలం 0.62 శాతం మాత్రమే పెంచి విద్యాశాఖలో అద్భుతాలు ఎలా సృష్టిస్తారో చెప్పాలి. జాతీయ స్థాయిలో కొఠారి కమిషన్ సూచించిన 30 శాతం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొ సబడిన 15 శాతం నిధులతో పోలిస్తే ఇది చాలా తక్కువని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీరాజ్, ఆశ్రమ, మోడల్, గురుకుల మరియు కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని, వాటి అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఉపా ధ్యాయులకు 2003, జూలై 1 వ తేదీ నుండి అమలు చేయవలసిన పీఆర్ సీ నాలుగు డీఏలు, పెండింగ్ బిల్లులు, సమగ్ర శిక్ష. కేజీబీవీ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, ఉపాధ్యా యుల వేతనాల పెంపు వంటి అంశాలను బడ్జెట్లో ప్రస్తావించకపో వడం నిరాశ కలిగించిందని అన్నారు.

# యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం

**ఇరాన్‌పై యుద్ధంలో తుది దశకు చేరుకున్నాం**

**సైనిక చర్యలను తగ్గించే విషయం పరిశీలిస్తున్నాం**

**ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్**

**ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షలు ఎత్తివేత**

యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత మొదలయ్యింది. ఆయిల్ , గ్యాస్ నిల్వలు తగ్గడం, రవాణ్యా ఆగిపోవడంతో ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో యుద్ధం ఆగాలని అంతా కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారుచేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర దేశాలకు అత్యున్నత స్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా హర్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు. ఇకపోతే యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించ దానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

# రుణ విముక్తి చర్యలను పట్టించుకోని బడ్జెట్

దాదాపు రెండున్నరేళ్లు కావస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏం గొప్ప పనులు చేశారంటే ఏమీ లేదు. ఉన్న అప్పులకు మిత్తీలు కట్టడం, కొత్తగా అప్పులు తేవడం తప్ప, తెలంగాణను రుణం నుంచి విముక్తి చేసే ఆలోచన ఒక్కటీ కానరాలేదు. కెసిఆర్‌ను మించి అప్పులు చేస్తూ పోతే మరో వంద ఏళ్లయినా అప్పులు తీరవు. దీనిపై ఆలోచన, ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రసంగాలు సాగుతున్నాయి. మేము ఎంచుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నాం. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం ఆర్థిక మంత్రిగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గొప్పగా చెప్పుకున్నారు. కానీ డబ్బు ఆదా చేయడం, వృధా చేయకుండా ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడా ప్రస్తావించలేదు. ఎక్కడ వృధా అవుతుందో కూడా గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. గ్రామాలను స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించే ప్రయత్నం జరగడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు డబుల్ పెన్షన్లు, లక్షల్లో జీతాలు ఎందుకో చెప్పడం లేదు. కిలో రూపాయి బియ్యం వృధాను అరికట్టడం లేదు. పెన్షన్ల వృధాను గుర్తించడం లేదు. ఇవన్నీ కట్టడి చేస్తే కొంతయినా మిగులుబాటు ఉంటుంది. ఇకపోతే కేవలం సంక్షేమం తప్ప అభివృద్ధి జరగడం లేదు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా, వాటిని పట్టించుకోవడం లేదు. వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చిన ఘనత వీరిది. వేల ఎకరాల దేవాదాయ భూములు అన్యాక్రాంతం అయి, దేవాలయాలు పాడుబడ్డా పట్టింపు లేదు. ఉత్సవాలు నిర్వహించుకోవడం తప్ప దేవాదాయశాఖ మంత్రికి ఏ భూమి ఎక్కడ ఉందో లేదో తెలియదు. రోడ్లు ఎలా ఉన్నాయో రోడ్లు భవనాల శాఖ మంత్రికి తెలియదు. ప్రభుత్వమంటే పంచి పెట్టడం కాదు. ఆదాయాన్ని ఆదా చేయాలి. అప్పులు లేకుండా చేయాలి. అలా కాకుండా సంక్షేమాల పేరుతో దుబారా చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతోంది. తొమ్మిది సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యసేవలకు, జీవన భద్రతకు కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం రేషన్ కార్డులు ఉన్నవారికే అని చెప్పకనే చెప్పారు. రేషన్ కార్డుల్లో బోగస్ ఎత్తివేస్తే అనేకమంది పేదలకు లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. ఇది ఎవరికన్నది స్పష్టత లేదు. అన్ని కుటుంబాలకు వర్తిస్తుందా అన్నది చెప్పాలి. ఇకపోతే ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. వాటిని పటిష్టం చేయాల్సి ఉన్నా గత రెండేళ్లుగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. హాస్టళ్లునరక కూపాలుగా ఉన్నా వాటిని ఉద్ధరించలేదు. ఉన్న స్కూళ్లను సంస్కరించడం లేదు. కానీ కొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఏకంగా రూ. 5 వేల కోట్లు కేటాయించింది. పేదలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి జీవితాల్లో అక్షర వెలుగులు నింపాలన్న లక్ష్యం మంచిదే. కానీ ఉన్న స్కూళ్లను బాగుచేసి, అధ్యాపకులను భర్తీ చేస్తే మంచిది. ఇకపోతే మూసీ కాలుష్యం నుంచి రాజధానివాసులకు విముక్తి కల్పించాలనే సంకల్పం ఆహ్వానించదగ్గదే. గత బడ్జెట్ అంచనాలకన్నా అదనంగా పెంచిన రూ.43 వేల కోట్ల బడ్జెట్ ఆదాయ అంచనాలలో ఏ పద్దు కింద ఎంత పెరుగుతుందనేది రాష్ట్ర ప్రభుత్వం ఉజ్జాయింపుగా తెలిపింది. పన్నులద్వారా రూ.14 వేల కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లలో రూ.13 వేల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.6,412 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కింద రూ.3,710 కోట్లు, కొత్త రుణాలు రూ.5,325 కోట్లు అదనంగా వస్తాయని ప్రభుత్వం వివరించింది. ఈ అంచనాల ప్రకారమే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పెంచింది. కానీ ఆదాయం అదనంగా పెరుగుతుందని పెట్టుకున్న లక్ష్యాల్లో అన్నీ నెరవేరతాయా అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు వచ్చే ఏడాది అదనంగా రూ.13 వేల కోట్లు పెరుగుతాయని తెలిపింది.

కానీ గత కొన్నేళ్లుగా ఈ పద్దు కింద కేంద్రం నుంచి బడ్జెట్‌లో పెట్టుకున్న అంచనా ప్రకారం నిధులు రాలేదు. కేంద్ర గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు వస్తాయని గత బడ్జెట్‌లో అంచనా వేస్తే రూ.11,161 కోట్లే వచ్చినట్లు సవరణ పద్దు వివరించింది. రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు, పాత బాకీలపై వడ్డీలు, అసలు సొమ్ము కిస్తీల చెల్లింపులు, రెవెన్యూ ఖర్చులతో పోతున్నందున సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా తీసుకునే రుణాలే కీలకంగా మారనున్నాయి. ప్రస్తుత ఏడాదిలో బహిరంగ మార్కెట్ నుంచి రూ.64,539 కోట్ల కొత్త రుణాలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా రూ.67,539 కోట్లను సేకరించారు. ఇక వచ్చే ఏడాదికి బహిరంగ మార్కెట్ నుంచి రూ.73,383 కోట్లు, ఇతర మార్గాల్లో మరికొన్నికలిపి మొత్తం రూ.82,870 కోట్ల కొత్త రుణాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలతో ఆర్థిక అస్థిరత నెలకొన్న తరుణంలో అందుకు అనుగుణంగా కూడా ఆలోచన చేయకపోవడం గమనార్హం. ఎప్పటికైనా ఉచిత పథకాలు తగ్గించుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం చేయనంత వరకు బడ్జెట్ కేటాయింపులు ఘనంగానే ఉంటాయి. ఆయరణలో దెబంతింటాయి.

# యుఎన్ఐ ఆఫస్ స్వాధీనం

**జర్నలిస్టులను బయటకు పంపిన పోలీసులు**

**హైకోర్టు ఆదేశాలతో కేంద్రం నిర్ణయం**

దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా వార్తా ఏజెన్సీ యుఎన్ఐ ఆఫీసును శుక్రవారం రాత్రి మూసివేశారు. పారామిలిటరీ దళాలు, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆ ఆఫీసుపై దాడి చేశాయి. సుమారు 50 మంది జర్నలిస్టులను ఆ ఆఫీసు నుంచి బయటకు గెంటివేశారు. భూ వివాదం నేపథ్యంలో కోర్టు ఆదేశాల ప్రకారం రఫీ మార్గ్‌లో ఉన్న యూఎన్ఐ ఆఫీసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం లాండ్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్లకు రక్షణ కల్పించేందుకు యూఎన్ఐ సిబ్బందిని ఖాళీ చేయించినట్లు డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ తెలిపారు. అయితే తమకు ఎటువంటి నోటీసు ఇవ్వలేదని యూఎన్ఐ తన ప్రకటనలో తెలిపింది. బలవంతంగా ఆఫీసును ఖాళీ చేయించినట్లు ఆ సంస్థ ఆరోపించింది. కొందరు ఉద్యోగులను ఈడ్చుకెళ్లారని యూఎన్ఐ పేర్కొన్నది. న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన భూకేటాయింపును రద్దు చేయడంతో శుక్రవారం రాత్రి పోలీసుల యూఎన్ఐ ఆఫీసును సీజ్ చేశారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో యూఎన్ఐ ఆఫీసును ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ చర్య పత్రికా స్వేచ్ఛపై దాడిగా యూఎన్ఐ పేర్కొన్నది. నాలుగు దశాబ్దాల క్రితం కేటాయించిన భూమిపై ఏజెన్సీ ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.1979 భూ కేటాయింపు చట్టం ప్రకారం భూమి తీసుకున్న రెండేళ్లలోనే నిర్మాణాన్ని చేపట్టాలి, కానీ యూఎన్ఐ ఆ పనిచేయలేదని హైకోర్టు వెల్లడించింది.

# తీవ్ర రూపం దాలుస్తోన్న ఇరాన్ యుద్ధం

**దాడులను తీవ్రతరం చేసిన ఇరాన్**

**హిందూ మహాసముద్రం పైకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం**

రోజురోజుకూ ఇరాన్ యుద్ధం తీవ్రరూపం దాల్చుతోంది. ఈ క్రమంలోనే హిందూ మహాసముద్రం పైకి ఇరాన్ రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇలా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణుల ను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహాసముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై ఇరాన్ ఈ మిసైల్స్‌ను ప్రయోగించిందని సమాచారం. చాగోస్ ద్వీపసముదాయంలో ఇదొక భాగం. మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ ప్రయోగించిన తొలి మిసైల్ మార్గమధ్యంలోనే విఫలమైంది. మరో మిసైల్‌పై ఒక అమెరికా యుద్ధ నౌక క్షిపణి విధ్వంసక రాకెట్‌ను ప్రయోగించింది. ఈ దాడిలో రెండో మిసైల్ ధ్వంసమైందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వార్తలపై అమెరికా ఇంకా స్పందించ లేదు. ఇప్పటివరకూ ఇరాన్ మిసైల్ దాడులు పశ్చిమాసియాకే పరిమితమయ్యాయి. తాజాగా హిందూ మహాసముద్రంలోని దీవిని ఇరాన్ టా÷-గ్గ÷ట్ చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇదే నిజమైతే ఐరోపా ఖండంలోని పలు యూఎస్ సైనిక స్థావరాలు ఇరాన్ దాడుల పరిధిలోకి వచ్చినట్టు అవుతుందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల శ్రీలంకకు దక్షిణాన హిందూ మహాసముద్ర జలాల్లో ఒక ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా సబ్‌మెరైన్ ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. టార్పిడో ప్రయోగంతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ నౌక నీట మునిగిపోయింది. ఈ ఘటనలో సుమారు 85 మంది మరణించారు. భారత్‌లో జరిగిన మిలన్-2026 నావికాదళ విన్యాసాల్లో పాల్గొన్న ఇరాన్ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా దాడి చేసింది. ఇరాన్ నావికా దళాన్ని నిర్వీర్యం చేయడం తమ ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటని అమెరికా

అప్పట్లో పేర్కొంది. అయితే ఈ క్షిపణులను ఎప్పుడు ప్రయోగించారన్న దానిపై స్పష్టత లేదు. డిగో గార్సియా హిందూ మహాసముద్రంలో యూఎస్-యూకేకు ఉన్న వ్యూహాత్మక సైనిక స్థావరం. హిందూ మహాసముద్రంలో 60 దీవుల సముదాయం చాగోస్. అందులో అతిపెద్దదే డిగో గార్సియా. ఆఫ్రికా, పశ్చిమాసియాలోని కార్యకలాపాల కోసం అమెరికా దీనిని ప్రధానంగా వినియోగిస్తోంది. ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు, ఇరాన్‌కు చెందిన ఖర్గ్ ఐలాండ్‌ను ఆక్రమించే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందని వార్తలు వస్తున్నాయి.

ఆ క్రమంలోనే పశ్చిమాసియాలో మరో మూడు యుద్ధనౌకలను మోహరించేందుకు అమెరికా సిద్ధమైంది. యూఎస్ఎస్ బాక్సర్, మరో రెండు యుద్ధనౌకలు దాదాపు 2,500 మంది నౌకాదళ సిబ్బందితో పశ్చిమాసియా దిశగా వెళ్తున్నట్లు అమెరికా అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. అగ్రరాజ్యానికి చెందిన యాంఫిబియస్ అసాల్ట్ షిప్ యూఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియా వైపు కదులుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల వేళ.. ఈ క్షిపణుల ప్రయోగం గురించి వెలుగులోకి వచ్చింది. తమవద్ద క్షిపణుల పరిధి 2000 కి.మీ. వరకు ఉంటుందని ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి వెల్లడించారు. కానీ చెప్పిన దానికంటే ఇరాన్ వద్ద ఉన్న మిస్సైళ్ల పరిధి చాలా ఎక్కువే ఉండొచ్చని తాజా ఘటన వెల్లడి చేస్తోంది.

# ట్విట్టర్ డీల్ వివాదం...

# ఎలాన్ మస్క్‌కు కోర్టులో ఎదురుదెబ్బ

టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు అమెరికా కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ (ప్రస్తుతం ఎక్స్) కొనుగోలు సమయంలో తన ట్వీట్ల ద్వారా పెట్టుబడిదారులను ఉద్దేశపూర్వకంగా తప్పుదారి పట్టించారని శాన్ ఫ్రాన్సిస్కో ఫెడరల్ కోర్టు జ్యూరీ ఏకగ్రీవంగా తీర్పు ఇచ్చింది. 2022లో ట్విట్టర్‌ను 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసే ప్రక్రియలో, ఆ ప్లాట్‌ఫామ్‌లో నకిలీ ఖాతాలు (బాట్లు) ఎక్కువగా ఉన్నాయంటూ మస్క్ వరుస ట్వీట్లు చేశారు. కొనుగోలు ఒప్పందాన్ని 'హోల్డ్'లో పెడుతున్నట్లు, ఆపై డీల్ నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించారు. ఈ వ్యాఖ్యల కారణంగా ట్విట్టర్ షేర్ల విలువ గణనీయంగా పడిపోయింది. మస్క్ డీల్ నుంచి తప్పుకుంటారని భావించిన చాలా మంది ఇన్వెస్టర్లు, తమ షేర్లను భారీ నష్టాలకు అమ్ముకున్నారు. అయితే, ట్విట్టర్ న్యాయపోరాటం చేయడంతో మస్క్ వెనక్కి తగ్గి, అక్టోబర్ 2022లో ముందుగా ఒప్పందం చేసుకున్న ధరకే (షేరుకు 54.20 డాలర్లు) కంపెనీని కొనుగోలు చేశారు. దీంతో, ముందుగానే షేర్లు అమ్మేసిన వారు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో బాధితులు కోర్టును ఆశ్రయించారు. రెండు రోజుల పాటు జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం, తొమ్మిది మంది సభ్యుల జ్యూరీ ఈ ఏకగ్రీవ తీర్పును వెలువరించింది. విచారణ సమయంలో మస్క్ తన ట్వీట్లు మూర్ఖత్వంతో కూడినవి అయ్యుండొచ్చని అంగీకరించినప్పటికీ, ఇన్వెస్టర్లను మోసం చేయాలనే ఉద్దేశం తనకు లేదని వాదించారు. అయితే, జ్యూరీ ఈ వాదనను తోసిపుచ్చింది. ఈ తీర్పుతో నష్టపోయిన ఇన్వెస్టర్లకు వేలాది డాలర్ల నష్టపరిహారం లభించే అవకాశం ఉంది.



## ఇరాన్‌లోని నతాంజ్ అణుక్షేత్రంపై దాడిని ఖండించిన రష్యా

ఇరాన్‌లోని కీలకమైన నతాంజ్ అణు కేంద్రంపై జరిగిన దాడిని రష్యా తీవ్రంగా ఖండించింది. ఈ బాధ్యతారహిత చర్యలు మధ్యప్రాచ్యంలో పెను విపత్తుకు దారితీస్తాయని హెచ్చరించింది. ఇరాన్‌తో సన్నిహిత సంబంధాలు నెరుపుతున్న రష్యా ఈ స్థాయిలో స్పందించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరాన్‌లోని నతాంజ్ అణు కేంద్రం లక్ష్యంగా శనివారం ఉదయం వైమానిక దాడులు జరిగినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. యురేనియం సంపన్నం చేసే ఈ కీలక కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. ఈ ఘటనపై రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా తీవ్రంగా స్పందించారు. "ఈ బాధ్యతారహిత చర్యలను అంతర్జాతీయ సమాజం వెంటనే ఖండించాలి. ఇవి మధ్యప్రాచ్యం అంతటా పెను విపత్తుకు దారితీసే ప్రమాదం ఉంది" అని ఆమె వ్యాఖ్యానించారు. అయితే, ఈ దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని ఇజ్రాయెల్ ప్రకటించింది. మరోవైపు, ఈ విషయంపై అమెరికా సైన్యం ఇంకా స్పందించలేదు. దీనిపై వివరణ కోరగా సమాధానం రాలేదని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. నటాంజ్ అణు కేంద్రంపై గతంలోనూ అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేశాయి. ప్రస్తుత సంఘర్షణలోనూ, గత జూన్‌లోనూ ఈ కేంద్రం లక్ష్యంగా దాడులు జరిగాయి. తాజా దాడిపై ఇరాన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) దర్యాప్తు ప్రారంభించింది. పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ ఘటనతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com